


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


**సూపర్-8కు భారత్**

-టి20 ప్రపంచకప్‌లో పాక్‌పై ఘన విజయం




సంపుటి : 14 | సంచిక : 49 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 17-02-2026 | పేజీలు :12 | వెల :03/-


## ప్రజలకు చేరువగా ఆరోగ్య సేవలు

**-డిజిటల్ విప్లవంలో చంద్రబాబు కీలకపాత్ర : బిల్‌గేట్స్**

**- 'గేట్స్ ఫౌండేషన్‌తో ఎపికి కొత్త దశ : సిఎం**



**అమరావతి బ్యూరో :-**
పంటల పరిశీలన, స్వర్ణాంధ్ర, అమరావతిపై ప్రజంటేషన్లు. ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ చేయాలనేదే గేట్స్ ఫౌండేషన్ ఆశయమని ఛైర్మన్ బిల్‌గేట్స్ అన్నారు. అమరావతి పర్యటనలో భాగంగా సోమవారం ఆయన విజయవాడ చేరుకున్నారు. మంత్రి నారా లోకేష్, అచ్చెన్నాయుడు, అనిత తదితరులు స్వాగతం పలికారు. అక్కడ నుండి నేరుగా సచివాలయంలో ఆర్‌టిజిఎస్ కేంద్రానికి చేరుకోగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ స్వాగతం పలికారు. డేటాలేక్, అవేర్ 2.0 వాట్సాప్ గవర్నెన్స్, సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు, రాజధాని అమరావతి అంశాలపైనా, పౌరులకు అందిస్తున్న సేవలను సిఎం చంద్రబాబు ఆయనకు వివరించారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీలో ప్రాపర్టీ రికార్డులకు తెలిపారు. అలాగే చిత్తూరులో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలును గేట్స్ ఆసక్తిగా పరిశీలించారు.

## కాంగ్రెస్ కుట్రలు చేసింది-బండి సంజయ్



మున్సిపల్ చైర్మన్ ఎన్నిక విషయంలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. తమకు మేయర్ పదవి దక్కకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్: కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల తీర్పును పక్కనబెట్టి కాంగ్రెస్ కుట్రలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక విషయంలో అధికారాన్ని దుర్వినియోగం చేసి బీజేపీకి మేయర్ పదవి రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేశారని మండిపడ్డారు. బీజేపీ బలపడుతున్నందుకే కాంగ్రెస్ భయపడుతోందని అన్నారు.ప్రజల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందని అన్నారు. తాను ప్రధాని నరేంద్ర మోదీకి మాటిచ్చానని, కరీంనగర్‌లో బీజేపీని గెలిపించి తన హామీని నిలబెట్టుకున్నానని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ఎప్పటికీ బీజేపీతోనే ఉంటారని, భవిష్యత్తులో కూడా పార్టీ విజయాలను కొనసాగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. కాగా, కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ దక్కించుకుంది. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో ఆ పార్టీ నేత కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా కూడా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు అనే వ్యక్తి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు. మేయర్ పదవిని సాధించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారు.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

### -రెవెన్యూ శాఖలో పోస్టు పేరు మార్పు



**అమరావతి, ఫిబ్రవరి 16:**
రెవెన్యూ శాఖ పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయాల్లో పని చేసే జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టు పేరును మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల పరిమితులను సమర్థవంతంగా నిర్వహించడానికి తీసుకుంటున్న మార్పుల్లో భాగంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలోని ఎమ్మార్వో కార్యాలయాల్లో పని చేసే జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టు పేరును మారుస్తూ, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా ఉత్తర్వులు విడుదల చేసింది. ఉత్తర్వుల ప్రకారం, ఇప్పటికే ఈ పోస్టులో పనిచేస్తున్న ఉద్యోగులు ఇక నుంచి జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ గా పరిగణిస్తున్నట్లు స్పష్టం చేసింది.



## కొలువుదీరిన పాలక వర్గాలు

**-జిల్లాలోని నాలుగు బల్దియాలు కాంగ్రెస్ కైవసం**

**-అంతర్గత కుమ్ములాటలతో క్యాతన్‌పల్లిలో వాయిదా**

ము నిసిపల్ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఘనంగా జరిగిం ది. ప్రమాణ స్వీకారోత్సవం, చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపి క ప్రక్రియ కూడా విజయవంతంగా ముగిసింది. దీంతో ఏడాదిగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసా గిన బల్దియాలకు కొత్త పాలక వర్గాలు వచ్చినట్ల యింది. మంచిర్యాల కార్పొరేషన్‌లో ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించగా, బెల్లంపల్లి, చెన్నూరు, లక్షెట్టిపేట మునిసిపాలిటీల్లో ఆయా మండలాల తహసీల్దార్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మునిసిపల్ ఎ న్నికల ఫలితాలలో మంచిర్యాల మునిసిపాలిటీ కాంగ్రెస్ తన ఖాతాలో వేసు కుంది.

## మోదీ ఇజ్రాయెల్ పర్యటన

### -వెల్లడించిన నెతన్యాహు



టెల్ అవివ్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండ్రోజుల పర్యటనకు గాను ఫిబ్రవరి 25, 26 తేదీల్లో ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు సోమవారంనాడు ఒక సదస్సులో విషయాన్ని వెల్లడించారు. వచ్చే వారం ఇక్కడకు ఎవరు వస్తున్నారు? నరేంద్ర మోదీ' అని నెతన్యాహు పేర్కొన్నారు.'భారత్-ఇజ్రాయెల్ మధ్య అద్భుతమైన మైత్రి ఉంది. ఇరుదేశాల మధ్య పరస్పర సహకారంపై మేము చర్చించనున్నాం. ఇండియా చిన్న దేశం కాదు. 140 కోట్ల మంది ప్రజలు ఉన్నారు. చాలా శక్తివంతమైన దేశం, నెతన్యాహు తెలిపారు.

## గ్రేటర్ కలలు ఆవిరి



ఒక రాత్రిలో సీన్ మారింది. నిన్నటి దాకా గ్రేటర్ పౌరులమని మురిసిపోయిన వేలాది మందికి ఇప్పుడు కొత్త కష్టాలు తప్పవనే చర్చ జరుగుతున్నది. ప్రభుత్వం పంపిన మూడు జీవోల తూటా.. శివారు ప్రాంతాల ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. జీహెచ్‌ఎంసీని మూడు ముకలు (జీహెచ్‌ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి) చేస్తూ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు నగరవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.గ్రేటర్ హోదాను అనుభవించిన ప్రాంతాలను ముక్కలు చేసిన సర్కార్ జీహెచ్‌ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లుగా విభజన. పరిపాలనా సౌలభ్యం కోసమే విభజన చేశామంటూ కవరింగ్. ప్రభుత్వ తీరుపై నగరవాసుల మండిపాటు. ప్రభుత్వ నిర్ణయంతో అభివృద్ధికి ఆటంకం కలగడం ఖాయంటున్న నిపుణులు.



## హైదరాబాద్‌కు జగిత్యాల పంచాయితీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 15**
మాజీ మంత్రి జీవన్‌రెడ్డితో ఏఐసీసీ సెక్రటరీ సవాంత్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ భేటీ..జగిత్యాల మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఎన్నికపై పీఠముడి చిక్కు వీడలేదు. పదవిపై మాజీ మంత్రి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ పట్టు వీడలేదు. దీంతో పంచాయితీ హైదరాబాద్ పార్టీ అధిష్ఠానం వద్దకు చేరింది. జీవన్‌రెడ్డి నేరుగా ప్రజాభవన్‌కు వెళ్లి ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ సవాంత్, మంత్రి అడ్లూరి పార్టీలో జరుగుతున్న పరిణామాలు, ఎమ్మెల్యే పనితీరుపై అధిష్ఠానం ప్రతినిధులకు వివరించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో కూడా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఫోన్ ద్వారా మాట్లాడారు. ఇదిలా ఉండగా, ఇరువర్గాలకు చెరి రెండున్నరేండ్లు చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పదవులను కట్టబెట్టేందుకు నిర్ణయించినట్టు తెలిసింది.

## స్నాప్‌డీల్‌కు 5 లక్షల జరిమానా

**న్యూఢిల్లీ :** ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్ స్నాప్‌డీల్‌కు సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) సోమవారం రూ. 5 లక్షల జరిమానా విధించింది. టార్సు (క్వాలిటీ కంట్రోల్) ఆర్డర్ 2020ను ఉల్లంఘిస్తూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్ట్స్ (బిఐఎస్) ప్రమాణాలకు అనుగుణంగా లేని బొమ్మలను విక్రయించినందుకు సిసిపిఎ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై పూర్తిగా విచారణ చేసిన తరువాతే జరిమానా ఉత్తర్వు జారీ చేసినట్లు సిసిపిఎ చీఫ్ కమిషనర్ నిధి ఖరే మీడియాకు తెలిపారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇతర ఈ కామర్స్ సంస్థలకు, స్టాలియన్ ట్రేడింగ్ కంపెనీ, ఎలక్ట్రానిక్స్ బజార్ స్టోర్ వంటి విక్రేతలకు కూడా ఈ విధమైన నోటీసులు జారీ చేసినట్లు నిధి ఖరే తెలిపారు. స్నాప్‌డీల్‌కు జరిమానా విధించడంతో పాటు ఇక నుంచి బిఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా లేని ఏ బొమ్మనూ లిస్ట్‌లో విక్రయించమని, ఉంచమని, ప్రచారం చేయమని హామీ ఇవ్వాలని స్నాప్‌డీల్‌ను సిసిపిఎ ఆదేశించింది. అలాగే, వినియోగదారుల ఫిర్యాదు కోసం ఫిర్యాదు అధికారి వివరాలు, కాంటాక్ట్ నంబరు, ఇ-మెయిల్ అడ్రస్‌లు ప్రముఖంగా ప్రదర్శించాలని స్నాప్‌డీల్‌ను కోరింది.2021 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చిన నిబంధనల ప్రకారం భారత్‌లో విక్రయించే అన్ని బొమ్మలకు బిఐఎస్ సర్టిఫికేషన్ తప్పనిసరి చేశారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



నగరంలోని వినాయక ఘాట్ సమీపంలో గల షాపింగ్ కాంప్లెక్స్ వద్ద సోమవారం ఉదయం ఓ గుర్తుతెలియని వ్యక్తి (సుమారు 45-50 ఏళ్లు) మృతి చెంది ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని వివరాలు: మృతుడు చామనచాయ వర్ణంలో ఉండి, మాసిన తెల్లని గడ్డం కలిగి ఉన్నాడు. శరీరంపై లేత తెలుపు రంగు ప్యాంటు ఉంది. ఇతని ఆచూకీ లేదా వివరాలు తెలిసిన వారు వెంటనే కర్నూలు టౌన్ పోలీసులను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ కోరారు. సమాచారం ఉన్న వారు 9121101061 లేదా ల్యాండ్ లైన్ నంబర్ 08518-277187కు ఫోన్ చేసి తెలపాలని విజ్ఞప్తి చేశారు.

## కబడ్డీ, బండ లాగుడు పోటీలను ప్రారంభించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కృష్ణగిరి మండలం చెంచు ఎర్రగుడి గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ, బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు..ముందుగా గ్రామంలోని రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేసిన ఎంపీ, అనంతరం పోటీలను ప్రారంభించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయ క్రీడలు గ్రామీణ సంస్కృతికి ప్రతీకలన్నారు...తాను,ఎం.ఎల్.ఏ కే.ఈ శ్యాం కుమార్ పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి కి పాటు పడుతున్నామన్నారు.. ఇక తన ఎంపీ నిధులతో రామలింగేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణ మండపం నిర్మిస్తానన్న ఎంపీ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు...అంతకు ముందు గ్రామానికి విచ్చేసిన ఎంపీ నాగరాజు కి గ్రామ టీడీపీ శ్రేణులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున్న స్వాగతం పలికి, శాలువాలు, పూలమాలాలతో సత్కరించార.. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ టీడీపీ నాయకుడు గొంగల చిన్న మద్దిలేటి, నాయకులు గొంగల పెద్ద మద్దయ్య, గుడిసె రామాంజనేయులు, మద్దయ్య, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

పాణ్యం ఫిబ్రవరి 16 పల్లె వెలుగు :




విద్యా హక్కు చట్టం 2026, 27 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత కోటా సీట్ల ప్రవేశాలకు ఈ నెల 20 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యా అధికారులు కోటయ్య, సుబ్రహ్మణ్యం సోమవారం తెలిపారు.ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం2009 కింద పేద,బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ప్రైవేట్ బడుల్లో ఉచిత విద్య అందించనున్నారు.ఇందులో భాగంగా 2026-27 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.ఈ నెల 20వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ వరకు పాఠశాల విద్యాశాఖ. వెబ్సైట్లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది.ఆన్లైన్ లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియ ఉంటుంది.ఎంపికైన విద్యార్థులకు ఏ పాఠశాల అన్న విషయం చరవాణికి సందేశం వస్తుంది.ఇది వచ్చిన వారం రోజుల్లో పాఠశాలను సందర్శించడంతో పాటు సంబంధిత పత్రాలు సమర్పించాలి అని వారు అన్నారు.మరిన్ని వివరాలకు 1800425899 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చు.

## ఏడు కార్పొరేషన్‌ల్లో మేయర్ ఎన్నికలు పూర్తి

-ఐదు చోట్ల కాంగ్రెస్ ఆధిక్యం

-కరీంనగర్‌లో బీజేపీ విజయం

హైదరాబాద్, ఫిబ్రవరి 16



తెలంగాణలో ఏడు మున్సిపల్ కార్పొరేషన్‌లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యింది. మొత్తం ఏడు కార్పొరేషన్‌లలో ఐదు చోట్ల కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా, కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని బీజేపీ కైవసం చేసుకుంది. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ సమాన స్థానాలు గెలవడంతో రెండు పార్టీలు అవగాహనకు వచ్చాయి.(కరీంనగర్ మేయర్ పదవి కోసం మొదటి నుంచి ఉత్కంఠ నెలకొనగా చివరికి బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు. నిజామాబాద్‌లో మజ్లిస్ పార్టీ మద్దతుతో కాంగ్రెస్ మేయర్ పదవిని దక్కించుకుంది. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ చెరో 22 స్థానాలు గెలవడంతో రొటేషన్ పద్ధతిలో అధికారాన్ని పంచుకోవాలని నిర్ణయించాయి.

# శ్రీకృష్ణ దేవరాయలు జయంతి వేడుకలు

ఎమ్మిగనూరు, పల్లె వెలుగు ఫిబ్రవరి 16

ఎమ్మిగనూరు పట్టణం కాపు బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయల 556 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం శ్రీకృష్ణదేవరాయలు జయంతిని పురస్కరించుకొని కాపు బలిజ సంఘం నాయకులు రిటైర్డ్ డి ఈ నాగేశ్వరరావు, కరణం రవి, శరత్ కుమార్ మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని,మన మాతృభాష వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడు విజయనగర సామ్రాజ్యాధీశుడు, దక్షిణ భారతదేశ మహా చక్రవర్తి, ఆంధ్రభోజుడు అయిన శ్రీకృష్ణ దేవరాయలు 556వ జరుపుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. రాయలవారి పరిపాలనలో వజ్రా వైడూర్యాలను రాసులుగా పోసి అమ్మించిన చరిత్ర శ్రీ కృష్ణదేవరాయల వారికే దక్కిందన్నారు. దక్షిణ భారతదేశంలో అనేక దేవాలయాలు నిర్మించారని, అలాగే అనేక చెరువులు



బావులను తవించిన చరిత్ర కూడా ఆయనకే చెందుతుందని వారు కొనియాడారు. అంతే కాకుండా హిందుత్యం కోసం అనేక రకాలుగా కృషి చేసిన మహానుభావుడు పుట్టిన కులంలో పుట్టినందుకు చాలా గర్వంగా ఉందని వారు అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు జయంతిని పురస్కరించుకొని రిటైర్డ్ డిఇ. నాగేశ్వరరావు డాక్టర్ నాగరాజుకుమారి దంపతులను ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజ కుమారి, దేవేంద్ర రెడ్డి, హౌసింగ్ డిఈ ప్రసాద్, కాంట్రాక్టర్ తిమ్మరాజు, జి.తిమ్మరాజు, వీరేష్, వెంకటేష్, ఎన్ జి.గిరి, రామకృష్ణ, కృష్ణ, రవి, యోగా మాస్టర్ దామోదర్, జాలవాడి శివ,సుధాకర్, మధు సూధన్, తదితరులు పాల్గొన్నారు.

# అక్షర సేనాని మాదాల శ్రీనివాసులు అస్తమయం: జర్నలిస్ట్ లోకానికి తీరని లోటు

-యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు

-ప్రభుత్వం జర్నలిస్టుల పెన్షన్ పథకం అమలు చేయాలని డిమాండ్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నంద్యాల జిల్లా 'ప్రజాశక్తి' విలేకరిగా మూడు దశాబ్దాల పాటు నిబద్ధతతో పనిచేసిన సీనియర్ పాత్రికేయులు మాదాల శ్రీనివాసులు అకాల మరణం జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం గౌరవాధ్యక్షులు పి. యూసుఫ్ ఖాన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని సమాచార శాఖ భవన్ (ఐ అండ్ పిఆర్) ప్రాంగణంలో యు.జె.యఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గిలిగిత్త విజయ్ కుమార్, యు. రాజశేఖర్ ఆధ్వర్యంలో శ్రీనివాసులు సంతాప సభ నిర్వహించారు. ముప్పై ఏళ్ల కలం ప్రస్థానం.. స్నేహశీలిగా గుర్తింపు ఈ సందర్భంగా శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నాయకులు ప్రసంగించారు. 1992 నుంచి పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ, సామాజిక సమస్యలపై నిరంతరం కలం పట్టిన గొప్ప వ్యక్తి



శ్రీనివాసులు అని కొనియాడారు. తోటి జర్నలిస్టులతో ఎంతో సౌమ్యంగా, స్నేహపూర్వకంగా ఉండేవారని, ఆయన మరణం ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల పాత్రికేయ రంగానికి పెద్ద దెబ్బ అని వారు పేర్కొన్నారు. పోరాడి ఓడిన కలం కార్మికుడు. గత నెల 29న గుండెపోటుకు గురైన శ్రీనివాసులు, నంద్యాల మరియు హైదరాబాద్‌లోని ఆసుపత్రులలో మృత్యువుతో పోరాడి, చివరకు ఈనెల 15న తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త విన్న జర్నలిస్టు లోకం దిగ్భ్రాంతికి గురైంది. యు.జె.యఫ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమానికి పెన్షన్ పథకం అవసరం. ఇదే వేదికపై



జర్నలిస్టుల భవిష్యత్తు గురించి నాయకులు గళమెత్తారు. 60 ఏళ్లు పూర్తి చేసుకున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక పింఛన్ పథకాన్ని అమలు చేయాలని, తద్వారా వారి కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాలని పి. యూసుఫ్ ఖాన్ డిమాండ్ చేశారు. ముఖ్య అతిథులు మరియు పాల్గొన్నవారు: ఈ నివాళి కార్యక్రమంలో యు.జె.యఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, రాయలసీమ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు సత్యన్న, జిల్లా నాయకులు ఎస్. గంగాధర్, నగర కమిటీ సభ్యులు జయరాజు, రామాంజినేయులు మరియు అధిక సంఖ్యలో పాత్రికేయులు పాల్గొని తమ కన్నీటి వీడ్కోలు పలికారు.

# అంకెల గారడి కాదు అభ్యుదయ వారధి 3325 కోట్లతో రాష్ట్ర సమగ్ర బడ్జెట్

పేదరికంపై సమరం అభివృద్ధిపై అక్షర రూపం

అన్నదాతకు భరోసా యువతకు ఉపాధి ఏపీ బడ్జెట్లో

సామాన్యుడికి పెద్దపీట

మూలధన వ్యయానికి రికార్డు కేటాయింపులు

ఏపీ ప్రగతికి సరికొత్త బ్లూ ప్రింట్.

ఇది 'విజన్ డాక్యుమెంట్': బడ్జెట్‌పై హర్షాతిరేకం డోన్ ఎం ఏల్ ఏ కోట్ల

పల్లె వెలుగు -డోన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ కాదు.. ఇది ఐదు కోట్ల మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే 'విజన్ డాక్యుమెంట్' అని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశను, దశను చూపేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి ఈబడ్జెట్‌ను రూపొందించారని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ రూ. 91,527 కోట్లు కేటాయించడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. బీసీ సంక్షేమం: రూ. 51,021 కోట్లు ఎస్సీ సంక్షేమం: రూ. 20,644 కోట్లు ఎస్టీ సంక్షేమం: రూ. 9,190 కోట్లు మైనార్టీ సంక్షేమం: రూ. 6090 కోట్లు మహిళా, శిశు వికలాంగుల సంక్షేమం: రూ. 4,582 కోట్లు అన్నదాతకు అండగా.. సాగునీటి ప్రాజెక్టుల వేగం వ్యవసాయ రంగానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతూ రూ. 13,598 కోట్లు కేటాయించడమే కాకుండా, 'అన్నదాత సుఖీభవ' పథకానికి రూ. 6,600 కోట్లు కేటాయించడంపై రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ. 800 కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం కేవలం



ఏడాదిలోనే రూ. 1,200 కోట్లతో రైతులను ఆదుకుందని, ఈ ఏడాది కూడా రూ.500 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసే లక్ష్యంతో సాగునీటి రంగానికి రూ. 11,824 కోట్లు కేటాయించారు. ఇది గత ఏడాది కంటే రూ. 4,000 కోట్లు అధికం. విద్య, వైద్యం మరియు మౌలిక వసతులు రాష్ట్ర భవిష్యత్తు అయిన విద్యా రంగానికి రూ. 32,308 కోట్లు కేటాయించడం ద్వారా ప్రభుత్వం తన ప్రాధాన్యతను చాటుకుంది. యువతకు ఉపాధి కల్పించేలా రూ. 1,232 కోట్లు. వైద్యారోగ్యం: రూ. 11,936 కోట్లు. పేదల గృహ నిర్మాణానికి గత ఏడాది కంటే భారీగా పెంచి రూ. 6,357 కోట్లు కేటాయించారు. రాష్ట్ర అభివృద్ధికి కీలమైన మౌలిక వసతుల కల్పన కోసం రూ. 53,915 కోట్లు కేటాయించడం విశేషం. ఆర్థిక క్రమశిక్షణ కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు రూ. 20 లక్షల నుండి రూ. 45 లక్షల వరకు ఉచిత బీమా కల్పించే గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకం ఒక విప్లవాత్మక నిర్ణయమని కొనియాడారు. గతంలో 12.3% ఉన్న అప్పుల వడ్డీని 9%కి తగ్గించి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తోందని తెలిపారు.విజన్ 2047 లక్ష్యంగా, పారిశ్రామికాభివృద్ధి, పర్యాటకం, పంచాయతీరాజ్ మహిళా సంక్షేమ రంగాలను బలోపేతం చేస్తూ రూపొందించిన ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి పునాది వేసిన గౌరవ ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద కేశవయ్య గౌడ్, రాఘవేంద్ర గౌడ్, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. మాట్లాడుతున్న టిడిపి ఎమ్మెల్యే కోట్ల.

# ఘనంగా ముగిసిన "శివరాత్రి" శివుని కళ్యాణ వేడుక







**దొర్నిపాడు ఫిబ్రవరి 16 పల్లె వెలుగు న్యూస్**

శివనామ స్మరణతో మారుమోగినశివాలయాల్లో శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోని ప్రజలందరూకలిసి నూతనంగా నిర్మించుకున్న ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం రాత్రి ఘనంగా "శివరాత్రి" శివపార్వతుల కళ్యాణ వేడుకలను వేద పండితు లు మంత్రోచ్చారణలతో కళ్యాణాన్ని నిర్వహించారు, కళ్యాణ వేడుకల్లో గ్రామానికి చెందిన గడ్డం సత్యనారాయణ, రమ్యశ్రీ దంపతులు పాల్గొన్నట్లు పురోహితులు రవితేజచారులు హేమంతాచార్యులు, తులసిదాస్ చార్యులుతెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ సందర్భంగా గ్రామంలో కోలాటం ఉపన్యాస కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఆదివారం ఉదయం రుద్రాభిషేకం, బిల్వర్చన అనంతరం స్వామి వారిదర్శనం ,రాత్రి నందీశ్వర అభిషేకము, ఏకకాల హారతులు, ఏకహారతి, కుంభహారతి, పంచ హారతి, నక్షత్ర హారతి ,కర్పూర హారతులుఇచ్చి లింగోద్భకాలంలో శివాభిషేకము అనంతరం మహాన్యాస పూర్వం, శివపార్వతుల కళ్యాణ వేడుకలను నిర్వహించినట్లు వారు తెలిపారు సోమవారం ఉదయం గ్రామంలో ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు, ఈ వేడుకల్లో గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు హాజరై శివునికటాక్షం పొందినట్లు వారి తెలిపారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన కార్యదర్శులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 16:**

విధి నిర్వహణలో పనిచేస్తున్న రెవిన్యూ కార్యదర్శులకు పని భారాన్ని తగ్గించాలని రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి సంఘం పిలుపుమేరకు బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం రెవెన్యూ కార్యదర్శిలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో రెవెన్యూ, జి ఎస్ డబ్ల్యూ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల గ్రౌండ్ లెవెల్ లో పనిచేస్తున్న రెవెన్యూ కార్యదర్శిలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆరోపిస్తున్నారు. డిపార్ట్మెంట్ జాబ్ చార్ట్ ప్రకారం ఏ జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించాలో స్పష్టత లేకుండా ఒకపక్క రెవెన్యూ వారు మరోపక్క డిఎస్డబ్ల్యు అధికారులు ఎవరికివారు వారు చెప్పిన పనులు చేయాలన్న ఒత్తిడి చేయడంతో చాలామంది రెవెన్యూ కార్య దర్శిలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలను ఇప్పటికే రాష్ట్ర రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో రెవెన్యూ కార్యదర్శిల సంఘం ఆదేశాల మేరకు ఆందోళన కార్యక్రమంలో భాగంగా జనవరి 12వ తేదీన వర్క్ టు రూల్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ సంఘం ఆదేశాల మేరకు ఉన్నతాధికారులకు తెలియజేసి వర్క్ టు రూల్ విధాదాన్ని అమలు చేస్తూ ఉంటే, కావాలని కొంతమంది అధికారులు నోటీసులు ఇవ్వడం



బలవంతంగా రాత్రి పగలు లేకుండా సెలవు రోజుల్లో పండుగ రోజుల్లో కూడా పనిచేయాలని ఒత్తిడి చేస్తున్నారని పేర్కొంటున్నారు. ఈ విధంగా గ్రామ రెవెన్యూ కార్యదర్శిలను ఇబ్బందులకు గురి చేస్తున్న కారణంగా, వర్క్ టు రూల్ అమలు చేస్తామని చెప్పిన అప్పటి అధికారులు స్పందించకపోతే రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు ఏ కార్యచరణకు పిలుపునిచ్చిన చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతినెల ఒకటో తేదీ ఆదివారం సెలవు రోజు వస్తే ముందు రోజే పింఛన్ల పంపిణీ కార్యక్రమం పెట్టడం తర్వాత సెలవు రోజున సెలవు తీసుకునేలా ముఖ్యమంత్రి చెబుతూ ఉంటే రోజువారి విధుల సర్వే విషయంలో అధికారులు మాత్రం టైం తో సంబంధం లేకుండా రాత్రులు పగలు, సెలవు రోజుల్లో కూడా విధులు నిర్వహించాలని ఒత్తిడి చేయడం, చూస్తుంటే కావాలని ఉద్యోగులను కూటమి ప్రభుత్వానికి దూరం చేయడానికి కుట్ర జరుగుతుందని, అలాగే గత ప్రభుత్వంలో జరిగిన ఈ సర్వేలో పాసుపుస్తకాల లో జరిగిన తప్పుల విషయంలో సరి చేయకుండా మరలా అవే పుస్తకాలను ఇవ్వడం వల్ల రైతులకు ఉపయోగం ఉండదని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ కార్యదర్శిల సంఘం జనవరి 10వ తేదీన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే తప్పులు తడకలుగా ఉన్న పాసు పుస్తకాల పంపిణీని నిలుపుదల చేసి సరిచేసిన తర్వాతనే రైతులకు కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి మంచి ఆలోచనతో నిర్ణయం తీసుకొని అధికారులను ఆదేశిస్తే సీఎం ఆశయాలు నెరవేరకుండా వీఆర్వోలకు రైతుల నుండి సమాచారం తీసుకోవడానికి తప్పులు సరి చూడడానికి కావలసిన టైం ఇవ్వకుండా మరల అధికారులు గత ప్రభుత్వంలో జరిగిన తప్పుని సరి చేయకుండా మరల మాతో తప్పులు చేయించి రైతులకు తప్పులు తడకలుగా ఉన్న పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తే రైతులు కూడా కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం జరుగుతుందని అన్నారు. గ్రౌండ్ లెవెల్ లో ఉన్న వాస్తవ పరిస్థితులను తెలుసుకొని మీ సర్వే జరిగిన గ్రామాల్లో పాస్ పుస్తకాలు కరెక్టుగా తెలియాలంటే వీఆర్వోలకు సర్వేలకు కావాల్సిన సమయం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు, సంత జుటూరు, పార్నపల్లె,బి కోడూరు, గాలి చెన్నయ్యపాలెం గ్రామాలకు చెందిన రెవెన్యూ కార్యదర్శిలు నాగార్జున, నాగేశ్వరరావు, అబ్దుల్ కలాం, తిరుపాలు,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పాత బుగ్గ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి ప్రత్యేక పూజలు

**పల్లె వెలుగు -డోన్**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని డోన్ పట్టణంలోని చారిత్రాత్మక పాత బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ క్షేమం కోసం ప్రార్థనలు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి జరిగిన అభిషేకాలు, ప్రత్యేక అర్చన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డోన్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి అభివృద్ధి



పథంలో సాగాలని ఆ మహాదేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. తీర్థప్రసాదాల పంపిణీ. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేసి గౌరవించారు. ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తులతో ముచ్చటించి వారికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల పునరుద్ధరణకు, ఆధ్యాత్మికతను పెంపొందించడానికి కట్టుబడి ఉంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాత బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసరాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జనసేన-టిడిపి కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాత బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల.

# రంజాన్ నెలలో ఉచిత ఎముకల ఓపీ సేవలు

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ఈనెల 18వ తేదీ నుండి రంజాన్ పండుగ వరకు పద్మావతి నగర్ లోని జి.ఎస్.ఆర్ ఆసుపత్రిలో ఉచిత ఎముకలు, కీళ్ల ఓపీ వైద్య సేవలు నిర్వహించనున్నారు. ప్రముఖ ఎముకలు, కీళ్ల నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సేవలు అందిస్తారు. ఈ ఉచిత వైద్య సేవల పోస్టర్లను రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసంలో నెలరోజులపాటు ఉచిత వైద్య సేవలు అందించడం ప్రశంసనీయమని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ ఆరీఫా బాను




తదితరులు పాల్గొన్నారు.

# 18 న ప్యాపిలిలో 'బటర్ ఫ్లై' డివైడర్ లైట్ల ప్రారంభోత్సవం

**-రూ. 30 లక్షల సి.ఎస్.ఆర్ నిధులతో పనులు పూర్తి**

**పల్లె వెలుగు -ప్యాపిలి**



ప్యాపిలి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బటర్ ఫ్లై డివైడర్ లైట్లను ఈ నెల 18వ తేదీన సర్పంచ్ లక్ష్మీదేవి ప్రారంభించనున్నారని ఉప సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి తెలిపారు.సోమవారం పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం, మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హయాంలో 2024 మార్చి 31న రూ. 30 లక్షల సి.ఎస్.ఆర్ నిధులు పంచాయతీకి జమ అయ్యాయని తెలిపారు. అప్పట్లో ఎన్నికల కారణంగా ఆ నిధులను ఖర్చు చేయలేకపోయామని వివరించారు. ప్రస్తుత డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి పంచాయతీ నిధులపై ఆరా తీయగా, ఈ నిధుల లభ్యత గురించి వివరించామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అభివృద్ధికి సహకరించమని సూచించడంతో, వెంటనే ఆ నిధులను బటర్ ఫ్లై లైట్ల ఏర్పాటుకు కేటాయించి పనులు పూర్తి చేశామన్నారు. గ్రామాభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు నిజాముద్దీన్, పూజారి శ్రీనివాసులు, సంజామల శ్రీనివాసులు, రంగనాయకులు పాల్గొన్నారు. మాట్లాడుతున్న ఉపసర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి.

# ప్రజాధనాన్ని వృధా చేస్తున్న మున్సిపల్ అధికారులు.

**పాత సిగ్నల్ లైట్లు అమర్చి వాడకుండానే తొలగింపు.**

**వాటి స్థానంలో కొత్తవి అమర్చడానికి 36 లక్షల రూపాయలు ఖర్చు.**

**అవకతవకలపై సమాచారాన్ని కోరిన నూర్ అహ్మద్.**

**ఆదోని (పల్లె వెలుగు):**



ఆదోని పట్టణంలో పాత ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేస్తున్నాయో లేదో అని పరీక్షించకుండా 36 లక్షల రూపాయల వ్యయంతో కొత్త ట్రాఫిక్ సిగ్నల్స్ బిగించారా అనే విషయాల గురించి ఈ రోజు ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ. నూర్ అహ్మద్ ఆదోని పురపాలిక సంఘం కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద ప్రశ్నించి సమాచారం కోరారు. పాత ట్రాఫిక్ సిగ్నల్స్ అసలు పనికి రావని ఏ నిపుణులు చెప్పారు, వారి నివేదిక నకలు, ప్రస్తుతం పాత సిగ్నల్స్ ఎక్కడ ఉన్నాయి, నూతన ట్రాఫిక్ సిగ్నల్స్ కొనుగోలు రసీదులు నకలు మొదలైన సమాచారాన్ని కోరటం జరిగింది. ఇక అత్యంత రద్దీగా ఉండే శ్రీనివాస భవన్ వద్ద డివైడర్ తొలగించి ట్రాఫిక్ సిగ్నల్స్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని కూడా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేంద్ర యాదవ్ కూడా పాల్గొన్నారు.

# ఆదోని మున్సిపల్ కమిషనర్ కు సమస్యలతో స్వాగతం

**ఆదోని (పల్లె వెలుగు):**



కొత్త కమిషనర్ కు పట్టణం లోని పలు సమస్యలపై వింత పత్రం అందించిన సిపిఎం నాయకులు. ఆదోని పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆదోని మున్సిపల్ కమిషనర్ నయూం సమస్యలతో స్వాగతం పలికి వినతి పత్రం అందజేసిన సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, సీనియర్ నాయకులు ఈరన్న, నాయకులు గోపాల్, తిప్పన్న, వీరేష్, నాగరాజు, వెంకటేష్, అజీమ్ ఖాన్,తదితరులు. అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి అని వారు తెలిపారు. కర్నూలు జిల్లాలోని ఆదోని మొట్టమొదటి మునిసిపాలిటీ దాదాపు 165 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆదోని రెండవ ముంబై గా ప్రసిద్ధిగాంచింది ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఆదోని మున్సిపాలిటీ పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని వారు తెలిపారు. ప్రధానంగా ఆదోని పట్టణంలో పురాతనమైన పాత ఫ్లై ఓవర్ బ్రిడ్జి కూలడానికి సిద్ధంగా ఉన్న పట్టించుకోని పాలకులు, అధికారులు, దీంతో నిత్యం ప్రమాదాలకు గురవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్స్ పనులు వేగవంతం చేస్తూ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. పట్టణంలో రోడ్ల వెడల్పు కార్యక్రమం చేపట్టి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని వారు కోరారు. పట్టణంలో ఆహల్లాదకరమైన పార్కులు ఏర్పాటు చేస్తూ, ప్రస్తుతమున్న పార్కులలో పిల్లలు ఆడుకోవడానికి పరికరాలు ఏర్పాటు చేయాలి.పట్టణ జనాభా కనుగుణంగా అదనంగా మరో సమ్మర్ స్వయంగా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# నంది వాహన గ్రామోత్సవం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 16 :**



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార సిద్దేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో సోమవారం సాయంత్రం నంది వాహన గ్రామోత్సవాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి కళ్యాణ మహోత్సవం నిర్వహించిన అనంతరం సాయంత్రం నంది వాహన ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించగా, భక్తులు ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగన్మోహన్ తో పాటు చైర్మన్ అల్లే చెన్నారెడ్డి, ఆలయ నిర్వహణ అధికారి నాగ ప్రసాద్ తో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పురోహితులు పాల్గొన్నారు.

# నేడు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 16 :**



జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తామని వైద్య శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఒకటి నుండి 19 సంవత్సరముల వయసు కలిగిన బాల బాలికలందరికి ఈ మాత్రలను పంపిణీ చేస్తారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల లో ఈ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని వైద్యాధికారి సవిత పేర్కొన్నారు. ఈ మాత్రలను వేసుకోవడం వల్ల రక్తహీనతను నివారించవచ్చునని పేర్కొన్నారు.

# ఘనంగా ఆరాధన మహోత్సవం

**ముఖ్య అతిథులకు పాల్గొన్న ఈబిజి బ్రదర్స్**





**హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 16**

మండల పరిధిలో మార్లమడికిలో శ్రీ శేషప్ప తాత ఆశ్రమంలో సోమవారం ఘనంగా ఆరాధన మహోత్సవాలు నిర్వహించారు. ఈ ఆరాధన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా టిడిపి యువ నాయకుడు ఈబిజి రాజేంద్ర గౌడ్, భువనేశ్ గౌడ్ పాల్గొన్నారు. ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ శేషప్ప తాత ఆశీర్వాదాలు పొందారు. వీరితోపాటు టీడీపీ మాజీ మండల్ కన్వీనర్ శ్రీ వీరన్ గౌడ్, టీడీపీ ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు ముల్ల మొయిన్, టీడీపీ యువ నాయకులు కొగిలతోట రంగ, ఐటీడీపి మండల అధ్యక్షుడు బి. నాగేంద్ర, మార్లమడికి గ్రామ టీడీపీ నాయకులు లంకెప్ప, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్యాపిలిలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు

**ప్రభుత్వ వేడుకగా ప్రకటించాలని బలిజ సంఘం డిమాండ్**



**పల్లె వెలుగు -ప్యాపిలి**

శ్రీకృష్ణదేవరాయలు తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప పాలకుడని, ఆయనను తాము ఆరాధ్య దైవంగా భావిస్తామని ఆలా సురేష్,గండికోట రమేష్, చిన్ని కృష్ణ, వీరాపురం రాము, కిషోర్ పేర్కొన్నారు. సోమవారం శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ కళలు, సాహిత్యం మరియు ధర్మ పరిరక్షణలో రాయలవారు చేసిన కృషి అజరామరమని కొనియాడారు. సముదాయం వారు ఆయనను దైవ సమానంగా చూస్తారని గుర్తుచేశారు. ప్రభుత్వానికి విన్నపం. తెలుగు భాషకు, సంస్కృతికి రాయలవారు చేసిన సేవలను గుర్తించి, ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా ప్రభుత్వమే అధికారిక వేడుకలను నిర్వహించాలని, తద్వారా భావి తరాలకు రాయలవారి గొప్పతనాన్ని చాటిచెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, ఆకుల శ్రీరాములు, పగడాల కృష్ణయ్య, సురేష్ బాబు, సంజీవ, రాము, సురేష్, శ్రీనివాసులు, హరి,రామకృష్ణ,సోము పాల్గొన్నారు.

# ఎగ్జిబిషన్ "శ్రీను"కు ఘన సత్కారం

**నంద్యాల బ్యూరో. ఫిబ్రవరి 16. (పల్లె వెలుగు ):**

నంద్యాల పట్టణ ప్రథమనంది సమీపంలో రెండు నెలల పాటు ఎగ్జిబిషన్ కొనసాగించిన నిర్వాహకుడు శ్రీనును సోమవారం ఘనంగా సత్కరించారు.. సీనియర్ ఫోటోగ్రాఫర్ చింతలపల్లి వాసు ఆధ్వర్యంలో నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన ఆత్మీయ సత్కార కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు టిడిపి సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీరాములు తదితరులు హాజరయ్యారు.. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎగ్జిబిషన్ లో అయోధ్య రామాలయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని, శ్రీను ఎంతో సృజనాత్మకంగా ఆలయ నమూనాను ఏర్పాటు చేశారని, బాల రాముని ప్రతిమ ఈ ప్రాంత వాసులను ఎంతో అలరించిందని పేర్కొన్నారు... చింతలపల్లి వాసు మాట్లాడుతూ రామాలయ నమూనా రాముని



విగ్రహం ఏర్పాటుతో ఎగ్జిబిషన్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందన్నారు. వందలాదిమంది సందర్శకులు ,చిన్నారులు ఆలయ నమూనాను ఆసక్తిగా తిలకించాలని పేర్కొన్నారు.... డాక్టర్ గెలివి సహదేవుడు బాల రాముని వైభవాన్ని , ఆలయ విశిష్టతలను వివరించారు.. ప్రజలలో భక్తి భావాన్ని పెంచిన ఎగ్జిబిషన్ నిర్వాహకులను అభినందించారు.టిడిపి నాయకుడు జిల్లెల్ల శ్రీరాములు మాట్లాడుతూ బాల రాముడు విగ్రహాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది ప్రజల సందర్శనార్థం



ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. సన్మాన గ్రహీత శ్రీను మాట్లాడుతూ అయోధ్య రాముడిని చూసిన అనుభూతిని సందర్శకుల లో కలిగించాలనే భావనతో ఈ ఆలయ నమూనా ఏర్పాటు చేశామని అద్భుతమైన రీతిలో ప్రజాదరణ లభించడం తన అదృష్టం అన్నారు. తనను సత్కరించిన నంద్యాల వాసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు... కార్యక్రమంలో పాలూరు సుబ్బారావు ,మారంశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో కెరీర్ డెవలప్మెంట్ సెల్ పై అవగాహన సదస్సు

**నంద్యాల బ్యూరో. ఫిబ్రవరి 16. (పల్లె వెలుగు ):**

నంద్యాల లోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో కెరీర్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో 16-02-2026 న నిర్వహించిన ఒక వారపు సర్టిఫికేషన్ కార్యక్రమం "రియల్ వరల్డ్ అప్లికేషన్ల అభివృద్ధికి పైథాన్ ఫుల్ స్టాక్" గురించి సంక్షిప్త నివేదికను మీ ముందుకు తీసుకురావడం జరిగింది అని ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమం కోడ్ తంత్ర సంస్థ సహకారంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థులకు పైథాన్ ఫుల్ స్టాక్ డెవలప్మెంట్లో పరిశ్రమకు అనుగుణమైన ప్రాయోగిక నైపుణ్యాలను అందించడం. రియల్ టైమ్ వెబ్ అప్లికేషన్ల అభివృద్ధి ప్రక్రియను పూర్తిస్థాయిలో అవగాహన చేయించడం ఈ శిక్షణ లక్ష్యం. ఈ శిక్షణలో పైథాన్ ప్రోగ్రామింగ్ మౌలికాలు, ఫ్రంట్ ఎండ్ టెక్నాలజీలు బ్యాక్ ఎండ్ అభివృద్ధి విధానాలు, డేటాబేస్ నిర్వహణ, ఏపిఐ అభివృద్ధి మరియు అప్లికేషన్ డిప్లాయ్మెంట్ వంటి ముఖ్య అంశాలను వివరంగా బోధించారు.హ్యాండ్స్-ఆన్ సెషన్లు, లైవ్ కోడింగ్ మరియు రియల్ టైమ్ ప్రాజెక్టుల ద్వారా



విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు.ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఇటువంటి పరిశ్రమ ఆధారిత సర్టిఫికేషన్ కార్యక్రమాలు విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ నైపుణ్యాలు విద్యార్థుల ఉపాధి అవకాశాలను విస్తృత పరుస్తాయని, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. కెరీర్ డెవలప్మెంట్ సెల్ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. డీన్ సిడిసి డా. జే డేవిడ్ సుకీర్తి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం



లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కోడ్ తంత్ర సంస్థతో భాగస్వామ్యం ద్వారా పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణమైన శిక్షణ అందించామని, దీని ద్వారా విద్యార్థులు ఇంటర్న్షిప్లు, ప్రాజెక్టులు మరియు ప్లేస్మెంట్లను మరింత ఆత్మవిశ్వాసంతో స్వీకరించగలరని చెప్పారు. ఈ శిక్షణను సైలజ సమర్థవంతంగా నిర్వహించారు. ఆమె పైథాన్ ఫుల్ స్టాక్కు సంబంధించిన అంశాలను స్పష్టంగా వివరించి, విద్యార్థుల చురుకైన పాల్గొనడాన్ని ప్రశంసించారు. నిరంతర సాధన ద్వారానే నైపుణ్యాలు పెంపొందుతాయని సూచించారు.

# బందార్లపల్లె నేలబెలమ్ వద్ద అతి పురాతన శివాలయం, 30 ఎకరాల దేవాదాయ భూమితో విశిష్టత

**కొలిమిగుండ్ల, విలేఖరి( పల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్ మహేష్ :-**

కొలిమిగుండ్ల మండలంలోని బందార్లపల్లె గ్రామం నేలబెలమ్ ప్రాంతంలో వెలసిన అతి పురాతన శివాలయం. శివరాత్రి పర్వదినాన ఇక్కడ స్వామివారికి కళ్యాణం జరుగుతుంది, ఆ కళ్యాణం చూడటానికి ప్రజలు పెద్ద సంఖ్యతో తరలివస్తారు, భక్తుల విశ్వాసానికి నిలయంగా నిలుస్తోంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ దేవాలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త బాల వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఆలయానికి సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో దేవాదాయ భూమి ఉన్నదని తెలిపారు. ఆలయం అత్యంత ప్రాచీనమైందని, దీనికి సంబంధించిన ఆర్థిక వనరులను శివయ్య స్వయంగా,సమకూర్చుకుంటాడనే భక్తుల విశ్వాసం ఎంతో బలంగా ఉందని పేర్కొన్నారు. ఇక్కడ



వివాహాది శుభకార్యములు చేయించుకోవటానికి సరైన వనరులు ఉన్నాయని వివాహాలు చేసుకునేవారికి ప్రాచీన దేవాలయంలో చేసుకున్నామని అనుభూతి కలుగుతుంది కావున ఇక్కడ వివాహాలు కూడా చాలా బాగా జరుగుతున్నాయి. భక్తుల సహకారంతో ఆలయ నిర్వహణ సజావుగా కొనసాగుతోందని చెప్పారు.(ఈ కార్యక్రమంలో ప్రముఖులు రఘు రామమూర్తి



పాల్గొని ఆలయ విశిష్టతను కొనియాడారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో నిండిన వాతావరణంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికీ ఈ పురాతన శివాలయం ప్రాంతీయ భక్తులకు ఆధ్యాత్మిక ప్రేరణగా నిలుస్తూ విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది.

# మంత్రి పదవిపై కోమటిరెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16**



మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పదవులు శాశ్వతం కాదని, తన నియోజకవర్గ అభివృద్ధే తనకు ముఖ్యమని పేర్కొన్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోయినా పరవాలేదని, మునుగోడు అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తే చాలని అన్నారు. ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. తనకు మంత్రి పదవి ఇవ్వాలనే హామీతోనే తాను పార్టీలోకి వచ్చానని, మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని గతంలో వెల్లడించారు. లేకపోతే ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నిస్తానని కూడా వ్యాఖ్యానించారు. మళ్లీ అడగబోనని, కానీ తనకూ ఒకరోజు వస్తుందని, ఆ రోజు పదవి లాక్కుంటానని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఒక్క ముఖ్యమంత్రి మాత్రమే కష్టపడలేదని, పార్టీలోని ప్రతి నాయకుడు శ్రమించారని ఆయన అభిప్రాయపడ్డారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తాజాగా చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారితీశాయి.

# ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి

**పీజీఆర్ఎస్‌కు 100 దరఖాస్తులు – రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 34 అర్జీలు స్వీకరణ.**

**జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై మొత్తం 100 దరఖాస్తులు స్వీకరించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమా మహేశ్వరి తదితర శాఖల అధికారులు పాల్గొని ప్రజల అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ, ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖలకు సరైన విధంగా కేటాయించాలని సూచించారు. నిర్ణీత సేవా ప్రమాణాల గడువు



(ఎస్ఎల్ఏ) దాటి పోకుండా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పరిష్కరించిన అర్జీలపై అర్జీదారుల సంతృప్తి స్థాయిని కూడా సమీక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే రీఓపెన్ అయ్యే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం అందించాలన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 34 అర్జీల స్వీకరణ. భూసంబంధిత సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్స్‌ను ఏర్పాటు చేసినట్లు డీఆర్ఓ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్ర



స్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని చెప్పారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 34 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో అడంగల్ సవరణలకు సంబంధించినవి -8, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి – -3, అసైన్డ్ భూములు, భూఆక్రమణలకు సంబంధించినవి – 4, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్‌కు సంబంధించినవి – 17, సర్వే, రీ-సర్వేకు సంబంధించినవి – 2 అన్ని దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరిస్తామని డిఆర్ఓ స్పష్టం చేశారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 16



హొళగుంద మండలంలోని జూనియర్ కాలేజీలో విద్యార్థుల సౌకర్యార్థం 350 ఎగ్జామ్ ప్యాడ్ల తెలుగు యువత మండల అధ్యక్షుడు బాకడి వీరేష్ గారి నాయకత్వంలోపంపిణీ చేశారు. ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వీరేశ్ తెలిపారు. అనంతరం వీరేష్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి టిడిపి ఇన్చార్జ్ వైకుంఠ జ్యోతి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ మేడమ్ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇలాంటి సహాయ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, టిడిపి యువ నాయకుడు ఈబిజీ రాజేంద్ర గౌడ్, మాజీ మండల కన్వీనర్ వీరన్ గౌడ్, రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కె.ఎం.డి ఆదం,టీడీపీ మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్లా మోయిన్, బీజేపీ సొసైటీ మెంబర్ ప్రసాద్, యువ నేత లబ్ గిరి, టీడీపీ యువనాయకుడు ఈబీజీ భువనేశ్ గౌడ్, టీడీపీ వెంకటేష్ టీడీపీ రామాంజీ, ఐడీపీ మండల అధ్యక్షుడు నాగేంద్ర, మలయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 16:

అన్నదానం అంటే ఆకలితో ఉన్నవారికి నిస్వార్థంగా ఆహారాన్ని అందించడం. దీన్ని హిందూ సంప్రదాయాలలో మహాదానంగా పరిగణిస్తారు. ఎందుకంటే అన్నం పరబ్రహ్మ స్వరూపం అని నమ్ముతారు. ఈ సేవ ద్వారా ఆకలిని తీర్చడమే కాకుండా ప్రాణాలను సైతం నిలబెట్టే పుణ్యం లభిస్తుంది . ఇది దానాలు అన్నిటిలోనూ ఉత్తమమైనదిగా పేర్కొంటూ ఉంటారు. ఆకలిని తీర్చడం, ఆకలితో ఉన్నవారికి సేవ చేయడం ద్వారా జన్మజన్మల పుణ్యం లభిస్తుందని నమ్ముతారు.అన్నదానం చేయడం వల్ల ఆకలి నివారించడమే కాకుండా మానసిక తృప్తితో పాటు పుణ్యఫలం లభిస్తుందని, ఆహార సహాయం నిస్వార్థ ప్రేమను మానవత్వాన్ని చాటడంతో పాటు ఆధ్యాత్మికంగానే కాకుండా సామాజికంగా గొప్ప సేవ అని చెబుతారు. ఈ కోవలోనే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పుణ్యక్షేత్రాలలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రంలో కులమతాలకు అతీతంగా, ఆర్యవైశ్య సంఘాలు, బలిజ కులస్తులు, రెడ్డి సంఘాలతో పాటు, అనేకమంది అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వీరితోపాటు పుణ్యక్షేత్రంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో నిరాటంకంగా అన్నదాన కార్యక్రమం జరుగుతూ ఉంది. ఒక మహాశివరాత్రి సందర్భంలోనే కాక,



అనునిత్యం కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో అన్నదానం జరుగుతూ ఉంటుంది. ప్రతి సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కూడా నా యన ఆశ్రమం నుండి పేదల ఆకలిని తీరుస్తూ ఉన్నారు. గుండ్ల బ్రహ్మేశ్వరం ఆలయాన్ని సందర్శించుకుని తిరుగు ప్రయాణంలో వచ్చే భక్తులకు కొండ మత్త వద్ద నారాయణపురం బ్రాహ్మణ చెరువు చైర్మన్ పాల శంకర్ అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతూ ఉన్నారు. కడమల కాలువ గ్రామంలోని శివనంది ఆలయంలో కూడా స్థానికుడైన కర్నాటి సుబ్బ లక్ష్మయ్య భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి సమీపంలో ఉన్న విష్ణు నంది ఆలయంలో కూడా అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. మహానంది మండలం పుట్టుపల్లె గ్రామానికి చెందిన చింతకుంట బాలిరెడ్డి ఆయన సతీమణి నాగలక్ష్మి పేరిట సొసైటీని ఏర్పాటు చేసి వారి కుమారులు చంద్రశేఖర రెడ్డి,



లక్ష్మీ నాగిరెడ్డి, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పుట్టుపల్లి గ్రామ ప్రజలు మధుసూదన్ శివకుమార్,రాముడు, దుర్గ తదితరులు పాలుపంచుకున్నారు. ఉత్సాహభరితంగా వృషభరాజ పోటీలు. మహాశివరాత్రి సందర్భంగా ఓంకారం పుణ్యక్షేత్రంతో పాటు కడమల కాలువ గ్రామంలోని, శివ నంది విష్ణు నంది పుణ్యక్షేత్రాలలో వృషభరాజ పోటీలను నిర్వహించారు. ఉత్సాహభరితంగా భక్తులు ఈ పోటీలను తిలకించారు. గెలుపొందిన వారికి నిర్వాహకులు బహుమతులను అందజేశారు. నేడు హుండీ లెక్కింపు. మహాశివరాత్రి సందర్భంగా ఓంకార పుణ్యక్షేత్రంలో ఏర్పాటుచేసిన తాత్కాలిగా హుండీని మంగళవారం నాడు లెక్కించనున్నారు. ఈ విషయాన్ని ఆలయ నిర్వహణాధికారి నాగప్రసాద్ చైర్మన్ అల్లె చెన్నారెడ్డి ప్రకటించారు.

# రైతులు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**11 సంఖ్య గల ఐడి కార్డు ఉంటేనే ప్రభుత్వ పథకాలు**





ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 16

16బి2బి26 ఎమ్మిగనూరు మండలంలో గుడికల్ గ్రామంలో సూపర్ చెక్ రికార్డ్స్ ఈ రబీ సీజన్లో రైతులు పంటలు వేశారా లేదా అనేది పరిశీలించడం జరిగినది, ఇందులో ముఖ్యంగా సూపర్ చెక్ రికార్డ్స్ లో బాగంగా మొక్కజొన్న వేరుశనగ పంటలను పరిశీలించడం అయినది, ఎమ్మిగనూరు మండలంలో దాదాపు 2758 రైతులు పీఎం కిసాన్ పథకం తీసుకుంటూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోలేదు, కావున ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే నెక్స్ట్ ఇన్స్టాల్మెంట్ అయినటువంటి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మరియు రాబోయే రోజుల్లో వచ్చే ఖరీఫ్ సీజన్ యూరియా మరియు ఎరువులు ఇవ్వబడతాయి, రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులకు, యూరియా, ఎరువులు కూడా ఇవ్వబడవు. ఈ విశిష్ట సంఖ్య గల ఐడి కార్డు లేకపోతే రైతులకు ప్రభుత్వ పథకాలు ఏమి వర్తించవు కావున మన మండలంలో ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకొని రైతులు వెంటనే మీ సమీప రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్లి కచ్చితంగా ఈనెల 28వ తేదీ లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇందు వెంట అగ్రికల్చర్ అసిస్టెంట్ హిమబిందు మరియు పొలం గల రైతులు పాల్గొన్నారు.

# ముగిసిన వివేకానంద స్వామి కబడి టోర్నమెంట్





**ఉత్కంఠగా సాగిన పోటీలు**

**విజయం సాధించడం అభినందనీయం**

**టిడిపి యువ నాయకుడు ఈబిజి రాజేంద్ర గౌడ్**

**విజేతలకు బహుమతులు అందించిన అతిథులు**

హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 16

హొళగుందలో మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివేకానంద స్వామి కబడ్డీ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. సిరిగిరి టీమ్ , ఎస్ ఎస్ ఎఫ్ టీమ్ జట్టు ఓరాహోరీగా తలపడగా సిరిగిరి టీం మొదటి బహుమతిని ప్రవేశం చేసుకునే సాయంత్రం బహుమతులు ప్రధాన ఉత్సవం ఏర్పాటు చేయగా టీడీపీ యువనాయకుడు ఈబీజీ రాజేంద్ర గౌడ్, వందవగాలి సర్పంచ్ శేషన్న , ఎం.డి హాలి సర్పంచ్ సుధాకర్, శివప్రకాశ్ (లెజెండ్), తదితరులు హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్‌లో తలపడిన క్రీడాకారులను అతిథులు పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవంలో టీడీపీ యువనాయకుడు ఈబీజీ రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ.. గెలుపోటములు సహజమని అన్నారు. ఓడినవారు నిరాశకు గురికాకుండా గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి, వారిని ప్రోత్సహించేందుకు వివేకానంద స్వామి కబడ్డీ టోర్నమెంట్ ఆధ్వర్యంలో టోర్నీ నిర్వహించడం అభినందనీయమన్నారు. మొదటి బహుమతి సిరిగిరి టీమ్ విజేతలకు 30 వేల రూపాయలు విన్నర్ కప్ టిడిపి యువ నాయకుడు రాజేంద్ర గౌడ్ అందజేశారు. రెండో బహుమతి ఎస్ఎస్ఎఫ్ టీం విజేతలకు 20వేల రూపాయలు వందవగాలి



సర్పంచ్ శేషన్న, ఎం.డి హాలి సర్పంచ్ సుధాకర్ అందజేశారు. మూడవ బహుమతి కెఎంటి టీం విజేతలకు 10 వేల రూపాయలు కప్ శివ ప్రకాష్ (లెజెండ్) అందజేశారు. ఈ టోర్నమెంట్ కి షీల్డ్ దాతలు. నాలుగవ బహుమతిని టీడీపీ యువనాయకులు కోగిలతోట రంగ, కోగిలతోట ప్రహ్లాద్ స్వామి అందజేశారు.

# ఘనంగా మానస లింగేశ్వర స్వామికి పూజలు

రుద్రవరం. పల్లె వెలుగు :



మండలంలోని వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొలువైన మానస లింగేశ్వర స్వామికి ఘనంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. మహాశివరాత్రి సందర్భంగా సోమవారం మానస లింగేశ్వర స్వామి కి మహాశివరాత్రి సందర్భంగా. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో. స్వామి వార్లకు కళ్యాణం. మరియు అభిషేకశీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం వీర రాఘవ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్యాపిలిలో వైభవంగా విశ్వేశ్వర స్వామి కల్యాణోత్సవం

**-అలరించిన వృషభాల పోటీలు.. భారీగా తరలివచ్చిన భక్తులు**



పల్లె వెలుగు -ప్యాపిలి

మండల కేంద్రమైన ప్యాపిలి గ్రామంలో వెలసిన విశ్వేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు భక్తులు పోటెత్తారు. కల్యాణం అనంతరం భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పోటాపోటీగా వృషభాల ప్రదర్శన ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన వృషభాల లాగుడు పోటీలు అత్యంత ఉత్సాహంగా సాగాయి. చుట్టుపక్కల గ్రామాల నుండి బలమైన గిత్తలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతాపాన్ని చూపాయి. హోరాహోరీగా సాగిన ఈ పోటీలలో మొదటి బహుమతి 15 వేలు అనంత పురం జిల్లా గుత్తి మండలం ఎంగన్న పల్లె, రెండవ బహుమతి10 వేలు నెలకొండ గ్రామం,మూడవ బహుమతి 8 వేలు బసినేపల్లి,నాల్గవ బహుమతి 6 వేలు కర్నూల్ జిల్లాలోని తుగ్గలిగ్రామం, ఐదవ బహుమతి 3 వేలు అనంత పురం జిల్లా పెద్దవడుగూర్ మండలం అప్పే చెర్ల గ్రామం,అరవ బహుమతి 2 వేలు నంద్యాల జిల్లా ప్యాపిలి గ్రామాల వృషభలు గెలుపొందాయి.ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు బోరెడ్డి కృష్ణా రెడ్డి, ప్రభాకర్ రెడ్డిలు ముందుండి నడిపించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేసిన దాతలు టమోటా చంద్ర, రాంమోహన్ యాదవ్, టమోటా జగన్, వరుణ్, తిమ్మరాజు, మౌలాలి, రాజారమేష్, రంగనాయకులు తమ వంతు సహకారాన్ని అందించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్యాపిలిలో ఇలాంటి ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు,దాతలు.

# చిలకలూరు గ్రామంలో పంట కోత ప్రయోగం వ్యవసాయ అధికారి సుమతి

రుద్రవరం. పల్లె వెలుగు :



మండలంలోని చిలకలూరు గ్రామంలో పంట కోత ప్రయోగం కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. సోమవారం వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో శనగ పంటలో 5ఐ5 మీటర్లు విస్తీర్ణంలో పంటకోత ప్రయోగం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి మాట్లాడుతు చిలకలూరు గ్రామం లో గోపాల్ రెడ్డి పొలం లో 5ఐ5 మీటర్ల వ్యాసార్థం లో పంట కోత ప్రయోగం చేయగా 3.150 కెజిలు రావడం జరిగిందని తెలిపారు .ఈ లెక్కన ఒక ఎకరాకు సరాసరి 5 నుండి 6 క్వింటల్లా దిగుబడి వస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారి రాజు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

# ముత్తలూరు మలుపు వద్ద కారు బోల్తా

**ఒకరికి తీవ్ర గాయాలు.**

రుద్రవరం. పల్లె వెలుగు :



మండలంలోని ముత్తలూరు గ్రామ సమీపంలోని మలుపు దగ్గర కారుబోల్తా పడటంతో ఒకరికి తీవ్ర గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు వివరాల మేరకు సోమవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో అహోబిలం వైపు నుండి వస్తున్న కారు ముత్తలూరు టర్నింగ్ వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఒక్కసారిగా అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది అన్నారు.ఈ ప్రమాదంలో కారుడ్రైవర్ కి గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. ,నిద్రమత్తే ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది.అహోబిలం బ్రహ్మోస్తావాలు ప్రారంభం అవుతున్న వేల భక్తులు వేలాదిగా తరలివస్తారని వాహనాలకు రోడ్డు మలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

# అన్న దానం నకు విరాళం గా 10వేల రూపాయలు ఇచ్చిన ధాత



బేతంచెర్ల మండలం (ఆర్. ఎస్) రంగాపురం గ్రామ శివారులో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రం శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నందు కర్నూల్ వాసులు జానకపాల గోత్రం వారు కీ. శే. శ్రీమతి. పి. నారాయణమ్మ వారి జ్ఞపకార్థం 10వేల రూపాయలు విరాళంగా ఇచ్చారని వారికీ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వాహనాధికారి శ్రీ మద్దిలేటి నర్సింహ దేవస్థానం వారు ధన్యవాదములు తెలిపారు.

# రైతులను ప్రోత్సహించేందుకే ఎద్దుల బల ప్రదర్శన పోటీలు:మంత్రి ఫారుక్









మహానంది, పల్లె వెలుగు

రైతులను ప్రోత్సహించేందుకే రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి బండలాగుడు ఎద్దుల పోటీలు జరుగుతున్నాయని రాష్ట్ర మంత్రి ఎన్ఎండి. ఫారుక్ పేర్కొన్నారు. సోమవారం మహానందిలో మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని, అఖిల భారత ఒంగోలు జాతిఎడ్ల బల ప్రదర్శన పోటీలను ముఖ్యఅతిథిగా ఆయన హాజరై,వేలాది మంది రైతుల, వీక్షకుల, నాయకుల ఆనందాల హర్షికేతాల మధ్య పోటీలను ప్రారంభించారు. మంత్రి ఫారుక్ మాట్లాడుతూ.. మహానంది పుణ్యక్షేత్రంలో, శ్రీ కామేశ్వరి దేవి సమేత మహానందీశ్వర స్వామి వారి సన్నిధిలో, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ 'అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన'ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఒంగోలు జాతి ఎద్దులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని,మన రైతు సోదరులు తమ బిడ్డలకంటే మిన్నగా పెంచుకున్న ఈ పశుసంపదను ప్రదర్శించడం, మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటమే అని అన్నారు. రైతు రాజ్యమైన మన రాష్ట్రంలో వ్యవసాయానికి, పాడి పరిశ్రమకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక మరియు క్రీడా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని. ఈ బండలాగుడు పోటీలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదు, మన రైతుల్లో ఉన్న పట్టుదలను, పౌరుషాన్ని చాటిచెప్పడానికి ఒక వేదిక అన్నారు.మహానంది క్షేత్రంలో నిర్వహించే ఎడ్ల బల ప్రదర్శనకు మంచి గుర్తింపు ఉందన్నారు.గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంతో పాటు, ఈ పోటీలు వ్యవసాయాన్ని, ఆరోగ్యవంతమైన పశుపోషణను, రైతుల ఆసక్తిని పెంపొందించేందుకు దోహదం చేస్తాయన్నారు. గ్రామీణ సంప్రదాయాలను, రైతుల అభివృద్ధిని, పశుసంవర్థకాన్ని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి రైతు సోదరుడికి, వారి ఎద్దులకు నా శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీల్లో తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ రిటైర్డ్ ఏ ఎస్ పి సుంకి సురేంద్రరెడ్డి ఎద్దుల జత 2762 అడుగుల దూరం లాగి మొదటి బహుమతి రూ.1,50,000 దక్కించుకున్నారని రైతు కమిటీ ప్రతినిధులు తెలిపారు. కృష్ణాజిల్లా గన్నవరంకు చెందిన నంది రీడింగ్బుల్ రాజా చౌదరి ఎద్దులదత 2700 అడుగులు దూరం లాగి రెండవ బహుమతి లక్ష రూపాయలు,నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల బో రెడ్డి కేశవరెడ్డి, కృష్ణాజిల్లా ఘంటసాల మోక కృష్ణమోహన్ జాయింట్ ఎద్దుల దత 2501 దూరం లాగే మూడవ బహుమతిగా 80,000 దక్కించుకున్నారన్నారు.కృష్ణాజిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన అక్కినేని ముకుల్ సత్య చౌదరి ఎద్దుల జత 1800దూరంలాకి నాలుగవ బహుమతిగా రూ.60 వేలు, బాపట్ల జిల్లా చందూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన ఆర్కే బుల్స్ 1601 అడుగుల దూరంలోకి ఐదవ బహుమతిగా రూ. 40 వేలు కైవసం చేసుకున్నారు.ఈ బహుమతులను కౌర ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ మాలేపాటి పుల్లయ్య చౌదరి అందజేశారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని,కోర్టు ఆర్గనైజర్ కె. శివనాగిరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మహాక్షేత్రంలో తప్పు ఒకరిది-శిక్ష మరొకరికి

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.





శ్రీశైల మహాక్షేత్రంలో జరిగిన దేవస్థానం అధికారుల తప్పిదాన్ని, అటవీ శాఖ ఉన్నతాధికారి విజయ్ కుమార్ పై బాధ్యత మోపుతూ బదిలీ చేయడం అన్యాయం. దీనిని నిరసిస్తూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు మహిళా ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు కడియం సాంబశివుడు, షేక్ మున్నా, ఎస్. ప్రసాద్, అంగర అశోక్, షేక్ కరీం, సాహెబ్ తదితరులు మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుంచి శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అంతకంటే ముందు ఒక నెలకు పూర్వం నాగార్జున సాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ లో పెద్ద పులుల గణన ప్రక్రియ కొనసాగించారు. ఎన్ టి సి ఏ నిబంధనల ప్రకారం టైగర్ కన్జర్వేషన్ అథారిటీ వారు నిర్ణయించిన నిబంధనలకు లోబడి, శ్రీశైలం టైగర్ ప్రాజెక్ట్ ఫీల్డ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మరియు అటవీ డివిజన్ డెప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అప్పల నాయుడు ఎన్.టి.సి.ఎ (ఎన్ టి సి ఏ) నిబంధనల ప్రకారం నడుచుకుంటున్నారు. అయితే శ్రీశైలం వెళ్లే పాదయాత్ర భక్తులకు నల్లమల అడవిలో ఇబ్బందులు కల్పిస్తున్నారనే సాకుతో, అటవీ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్ కుమార్ ను బలి చేస్తూ, దేవస్థానం అధికారుల తప్పిదాలను కప్పిపుచ్చుతున్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన అరుదైన అటవీ శాఖ అధికారి విజయ్ కుమార్ పై బదిలీ వేటు వేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళా ఐక్యవేదిక, మాల మహానాడు వంటి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. వెంటనే అటవీ శాఖ ఉన్నతాధికారి విజయ్ కుమార్ బదిలీని వెనక్కి తీసుకోవాలని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరారు. నిజాయితీగా పనిచేసే అధికారులను రాజకీయ ఒత్తిళ్లతో బదిలీ చేయడం సరికాదని, ఇలాంటి అధికారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి చంద్రశేఖర్, జిల్లా శేఖర్, జీవన్ కుమార్, విజయ భాస్కర్, ఆదిశేషులు తదితరులు పాల్గొని, అటవీ శాఖ అధికారిని అదే స్థానంలో కొనసాగించాలని స్పందనలో జిల్లా డి ఆర్ ఓ కు వినతి పత్రం అందజేశారు.

# రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లా అభివృద్ధి కొరకు పదివేల కోట్లను కేటాయించాలి

గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 16




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లా అభివృద్ధి కొరకు నిధులు కేటాయించకుండా కూటమి ప్రభుత్వం మోసం చేసిందని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే, మోహన్ అన్నారు,, రాష్ట్ర బడ్జెట్లో కర్నూల్ జిల్లాకు నిధులు కేటాయింపు లో మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గూడూరులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది,ఈ కార్యక్రమ0 సిపిఎం నాయకులు దానమన్న అధ్యక్షతన జరిగింది,, కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే,మోహన్ మాట్లాడుతూ, రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లా కు కూటమి ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని, బడ్జెట్లో జిల్లా లో సాగునీటి ప్రాజెక్టుల గురించి గాని కొత్త పరిశ్రమ ల గురించిగాని ఉసే లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు మొన్న ఎమ్మిగనూరు పర్యటనకు వచ్చిన సందర్భంలో జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఆయన చెప్పారని, చెప్పిన మాట ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం జిల్లా ప్రజలను మోసం చేయడమేనని, ఇరిగేషన్ నిర్వహణ కొరకు కేవలం 479 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నదని, గుండ్రేవుల రిజర్వాయర్,వేదవతి, రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణాలకు, కొత్త పరిశ్రమల ఏర్పాటు కొరకు,నిధులు ఇవ్వకపోవడం అన్యాయమని,, రాష్ట్రంలోనే వెనకబడ్డ జిల్లా కర్నూలు జిల్లా, ఈ జిల్లాలో వలసలు ఎక్కువగా వెళతారని, ఈ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వలసలను అరికట్టి యువతకు ఉపాధి కల్పించవచ్చని, రాయలసీమలోనే అతిపెద్ద ప్రభుత్వ వైద్యశాల కర్నూల్ లోనే ఉందని ఆ వైద్యశాల అభివృద్ధికి, మరియు జిల్లాలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధి కొరకు గాని ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు గాని నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని, కర్నూల్ జిల్లాకు నిధులు రాబట్టుకోలేకపోవడంలో జిల్లాలో ఉన్న కూటమి ప్రభుత్వం మంత్రి,ఎంపీ,ఎమ్మెల్యేల నిర్లక్ష్యం కనబడుతుందని, ఓట్లు వేసి గెలిపించిన జిల్లా ప్రజలకు కూటమి ప్రభుత్వంతో పాటు కర్నూలు జిల్లాలో ఉన్న మంత్రి ఎంపీ ఎమ్మెల్యేలు మోసం చేశారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి బడ్జెట్లో సవరణ చేసి కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు పదివేల కోట్ల నిధులను కేటాయించాలని, ఆయన డిమాండ్ చేశారు,కార్యక్రమంలో సిపిఎం నాయకులు రంగన్న, నాగేష్,సురేష్, కొమ్మురాజు,అబ్రహం,చిరంజీవి,మధు, వీరేంద్ర, దుబాయ్ భాష,హమాలిలు ప్రభుదాసు, జైలు, నవీన్, ఆనంద్, సురేష్, మధు,, మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# గురజాల గ్రామ మహాశివరాత్రి రథోత్సవం








-ఎర్రకోట రాజీవ్ రెడ్డి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 16**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గురజాల గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహించిన ఘనమైన రథోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు. నందవరం మండలం పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రథోత్సవానికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. రామలింగేశ్వర స్వామి కరుణాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని రాజీవ్ రెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మేధావుల ఫోరం జాయింట్ సెక్రటరీ కనకవీడు లక్ష్మి కాంత్ రెడ్డి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి,జిల్లా ఆర్గనైజేర్ సెక్రటరీ కోటేకల్ లక్ష్మన్న,డిస్టిక్ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కడివేళ్ల రంగస్వామి, జిల్లా విద్యార్థి విభాగ కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, నియోజకవర్గ వాలంటీర్స్ వింగ్ అధ్యక్షుడు ఎస్. కే. బాబూలాల్, నందవరం మండల యూత్ వింగ్ అధ్యక్షుడు సూర్య ప్రకాశ్ రెడ్డి,మండల జనరల్ సెక్రటరీ వీ పెద్దయ్య,గురజాల గ్రామ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, గ్రామ సర్పంచ్ వీరాస్వామి ,రాజారెడ్డి,+., నరసింహ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పల్లె శంకర్ రెడ్డి, రంగా రెడ్డి,పి. జాను, కురువ నరసింహులు,రాయచోటి నరసింహ రెడ్డి, చీ హనుమంతు, కురువ శంకరన్న, ఎ. రాముడు, ఎ. రంగన్న, సుజ్ఞానం, కుమార్, ఎ.రామకేసులు, ఇమ్మనేయల్, శాంతి రాజు, రాజీవ్ రెడ్డి యువసేన వీరేష్, ఎ. మహేష్, ఎ. రాముడు,నాగేంద్ర, భీమేష్, బీమన్నా, బసవ రాజు, రాముడు, రమేష్, భీముడు, శేఖర్, భీముడు, కోట ఈరన్న సురేష్,నాగలదిన్నె గ్రామ నాయకులు పీవీ.రాజేష్ శెట్టి, క్యాతం నాగప్ప, తెలుగు రంగన్న, ంఎ రంగన్న, ఇంతియాజ్,నరసింహ, అదేన్న, నాగరాజు, నడిపి రాముడు,కార్యకర్తలు, యువకులు, అభిమానులు మరియు భక్తులు భారీగా పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం పురవీధులలో కన్నులపండువగా మల్లన్న రథోత్సవం

**పల్లె వెలుగు శ్రీశైలం....**




రథోత్సవంలో పాల్గొన్న నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమార్ గనియా,ఎస్పీ సునీల్ శరన్,దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు,ఈవో శ్రీనివాసరావు దంపతులు, ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు. నంద్యాల జిల్లా శ్రీశైలంలో తొమ్మిదవరోజు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంబరాలు అంభరాన్నంటాయి అశేష జనవాహిని మధ్య శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామివారి రథోత్సవం కన్నుల పండుగగా సాగింది శ్రీస్వామి అమ్మవార్ల రథోత్సవం కన్నులారా చూసేందుకు వేలాది మంది భక్తులు హరహర మహాదేవ శంభోశంకర అంటూ శివనామ స్మరణతో శ్రీశైలం పురవీధులు మారుమ్రోగాయి ఓంకార నాదంతో ఓం నమఃశివాయ అంటూ రథోత్సవం ముందు భక్తి పరవశంతో భక్తులు పులకించి పోయారు ముందుగా శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామి ఉత్సవమూర్తులకు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు అనంతరం పల్లకిలో వైభవంగా శ్రీస్వామి అమ్మవార్లు గంగాధర మండపం వద్ద ఉన్న రధాశాల వద్దకు తరలిరాగా ఉత్సవమూర్తులకు అర్చకులు వేదపండితులు ప్రత్యేక హారతులిచ్చారు అనంతరం రథానికి రధంగా పూజలు, రధంగా హోమం, రధంగా దేవత బలిసమర్పణ తదితర పూజలు నిర్వహించి శ్రీస్వామి అమ్మవార్లు రధోత్సవానికి సిద్ధమయ్యారు అశేష జనవాహిని మధ్య రథోత్సవం కధలగానే వేలాదిమంది భక్తులు ఓం నమః శివాయ నినాదించటంతో శ్రీశైల క్షేత్రం పులకించి పోయింది అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ఖర్జూరాలు,అరటిపండ్లను రథంపైకి విసిరి భక్తులు కరతాళ ధ్వనులతో సంబరాలు చేశారు ఈ రథోత్సవం కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ,ఎస్పీ సునీల్ శరన్,దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు,ఆలయ ఈవో శ్రీనివాసరావు దంపతులు,ట్రస్ట్ బోర్డు మెంబర్లు, అర్చకులు అధికారులు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు..

# ఆమనగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ హస్తగతం

**ఆమనగల్లు ఫిబ్రవరి 16 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:**



ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ పద వి ఖాతాలోకి చేరింది. బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన నేనా పత్యానాయక్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ సోమవారం పార్టీలో చేరారు . దీంతో చైర్మన్గా ఎన్నిక య్యారు. ఇన్ కౌన్సిలర్ ఎక్స్ ఆఫీసియా ఓటు పోలింగ్ నిర్వహించారు. పత్యా నాయక్ అభ్యర్థిని బిజెపి ప్రతిపాదించగా కాంగ్రెస్ బలపరిచింది. బి ఆర్ ఎస్ పార్టీ తరఫున ఐదవ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము పేరును ఆ పార్టీ ప్రతిపాదించి బలపరిచింది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు చేతులు ఎత్తే విధానంలో ఎన్నికలు నిర్వహించగా 9 మంది (బిజెపి 6, కాంగ్రెస్ 2, ఎమ్మెల్యే, ఎక్స్ ఆఫీసియ 1) సత్య నాయక్ కు అనుకూలంగా ఓట్లు వేశారు. అటు బి ఆర్ ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి పాపిశెట్టి రాముకు 7 ఓట్లు పోలయ్యాయి. దీంతో పత్యా నాయక్ రెండు ఓట్ల తేడాతోనికి చైర్మన్ పదవికి ఎన్నికయ్యారు. అనంతరం వైస్ చైర్మన్ పదవికి మూడవ వార్డు అభ్యర్థి తల్లోజు గీత ఆచారి పేరును ప్రతిపాదించగా ఆమెకు బిజెపి కౌన్సిలర్లు అనుకూలంగా ఓట్లు వేయడంతో ఆమె నెగ్గారు. దీంతో కాంగ్రెస్, బిజెపి విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్‌బీజేపీ అపవిత్ర కలయిక: హరీష్ రావు విమర్శలు

-బీఆర్ఎస్‌ను అడ్డుకోవడమే లక్ష్యమని ఆరోపణ

-మున్సిపల్ ఫలితాలపై తీవ్ర స్పందన

**హైదరాబాద్, ఫిబ్రవరి 16**



తెలంగాణలో అధికారం కోసం కాంగ్రెస్, బీజేపీలు జెండాలు, అజెండాలను పక్కనపెట్టి అధికార పీఠం కోసం దిగజారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్ రావు ఆరోపించారు. మార్పు అంటే బీజేపీతో జతకట్టడమేనా అని ప్రశ్నించారు. గత పన్నెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్‌ను బీజేపీ బీ టీమ్ అని, కాంగ్రెస్‌ను బీ టీమ్ అని ఆరోపించిన రెండు పార్టీలు ఇప్పుడు తెలంగాణ వ్యతిరేక టీమ్‌గా మారాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి సింగిల్ టీమ్‌గా మారిపోయాయని, ఈ అపవిత్ర కలయికను ప్రజలు గుర్తించారని హరీష్ రావు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు పార్టీల మధ్య ఉన్న బంధం మున్సిపల్ ఫలితాలతో మరోసారి స్పష్టమైందన్నారు. బీఆర్ఎస్‌ను అడ్డుకోవడమే లక్ష్యంగా సిద్ధాంతాలను పక్కనబెట్టి పదవులు పంచుకుంటున్నారని విమర్శించారు. అలియాబాద్, అమన్ గల్, మెదక్, నర్సాపూర్ వంటి ప్రాంతాల ఫలితాలు దీనికి సాక్ష్యమని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి ఒంటరిగా బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే సత్తా లేదని, అందుకే బీజేపీతో కుమ్మక్కైందని ఆరోపించారు. రెండు జాతీయ పార్టీలు కలిసి ఫలితాలను తారుమారు చేసి మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నాయని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో బీజేపీపై పోరాటం చేస్తున్నామని చెప్పే కాంగ్రెస్ నేతలు, ఇక్కడ మాత్రం బీజేపీతో చేతులు కలుపుతున్నారని అన్నారు.

# రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన వైసీపీ నాయకులు

**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఫిబ్రవరి 16):--**



బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ బుక్కాపురం, ఆర్ కొత్తపల్లి గ్రామాలకు చెందిన అక్కా చెల్లెలు చల్లా ఈరమ్మ(64) నాగలక్ష్మమ్మ (67) ఆర్ కొత్తపల్లె అడ్డరోడ్డు దగ్గర ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు విషయం తెలుసుకున్న రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తు జావలి, కొత్తపల్లి బుక్కాపురం ఎంపీటీసీ మునేశ్వర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎద్దులన్న, వైసిపి నాయకులు ఎర్రగుంట్ల రాజు, బలరాముడు, సురేంద్ర నాయుడు, బుక్కాపురం నాయుడు . ఈరమ్మ, నాగలక్ష్మమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. వారి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నయనానందకరం స్వామి అమ్మవార్ల కళ్యాణం

**భక్తిశ్రద్ధలతో లింగోద్భవ మహన్యాసపూర్వక రుద్రాభిషేకం..**




**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి 10 గంటల నుండి క్షేత్రంలో లింగోద్భవ కాల మహాన్యాస పూర్వక మహా రుద్రాభిషేకం వేద మంత్రాలతో వేద పండితులు విశేషంగా నిర్వహించారు. అనంతరం సోమవారం తెల్లవారుజామున శ్రీ గంగా కామేశ్వరి సమేత మహానందీశ్వర స్వామి వార్ల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివార్లను వధూవరులుగా అలంకరించి ఉత్సవంగా ఆలయంలోని అభిషేక మండపం నుండి కళ్యాణ వేదికకు చేర్చారు. కళ్యాణ వేదిక పైన స్వామి అమ్మవార్లను వధూవరులుగా కొలువు తీర్చి కళ్యాణ పెద్దలచే, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డిచే కళ్యాణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ వేద పండితులు వేదమంత్రాలతో నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని భక్తులు కనులారా తిలకించారు.

# చే జిక్కిన కేసముద్రం మున్సిపాలిటీ

**చైర్ పర్సన్ గా బానోత్ సునీత వెంకన్న ఎన్నిక.**

**వైస్ చైర్మన్ గా డా.అల్లం రమ**



**కేసముద్రం, ఫిబ్రవరి 16**

ఎట్టకేలకు కేసముద్రం మున్సిపాలిటీ హస్తగతమైంది. ఫిబ్రవరి 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో సమాన స్థానాలు కైవసం చేసుకున్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ 8 స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఫలితాలు వెలువడిన నాటి నుండి క్యాంప్ రాజకీయాలు నిర్వహించిన అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు సోమవారం నేరుగా కేసముద్రం మున్సిపాలిటీకి చేరుకున్నారు. ముందుగా కాంగ్రెస్ అభ్యర్థులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకోగా బిఆర్ఎస్ అభ్యర్థులు కొంత సమయం తీసుకుని మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం వారితో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. చైర్ పర్సన్ అభ్యర్థిగా రెండవ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసిన బానోత్ సునీత ఎంపికవగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఓటుతో చైర్ పర్సన్ గా బానోత్ సునీత వెంకన్న ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా 13వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసిన డా.అల్లం రమ ఎన్నికయ్యారు. కేసముద్రం మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం కావడంతో కాంగ్రెస్ సంబరాలు మిన్నంటాయి.

## ఘనంగా జననేత అరుణ్ జన్మదిన వేడుకలు



వెల్దండ ఫిబ్రవరి 16 ప్రతినిధి /రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):
నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయం వైస్ చైర్మన్, అల్లం తోటబావి గ్రామ సర్పంచ్ రోజా అరుణ్ నాయక్ జన్మదిన వేడుకలు సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అరుణ్ నాయక్ ను శాలువాలతో, పూలమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు భాగ్యమ్మ ఫూల్ సింగ్ నాయక్, నాయకులు పుల్లయ్య, సర్పంచ్ శారద సాల్య నాయక్, కేసమల్ల కృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు, లాలు నాయక్, లక్ష్మణ్ నాయ, వార్డు సభ్యులు ముదిగొండ రమేష్, రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మున్సిపాలిటీ హస్తగతం-తోడైన బలరాముడు నెగ్గిన "వేం"





కేసముద్రం, ఫిబ్రవరి 16
మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ బలంతో కేసముద్రం మున్సిపాలిటీని కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ కు సమానంగా 8 స్థానాలు రావడంతో హంగ్ ఏర్పడింది. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కేసముద్రం మండల ప్రత్యేకాధికారి మధుసూదనరాజు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లచే ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించారు. కాంగ్రెస్ తరుపున 2వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన బానోత్ సునీత చైర్ పర్సన్ అభ్యర్థిగా ఎంపికై పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఓటుతో ఏకగ్రీవంగా కేసముద్రం మున్సిపాలిటీ తొలి చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. అనంతరం వైస్ చైర్మన్ గా కేసముద్రం మాజీ సర్పంచ్ డా.అల్లం రమ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లకు ఎంపీ బలరాం నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఆర్ టి ఏ సభ్యులు రావుల మురళి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.?

## కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ప్రమాణ స్వీకారం



కల్వకుర్తి ఫిబ్రవరి 16 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):
కల్వకుర్తి పురపాలక నూతన మున్సిపల్ చైర్మన్ గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. చైర్పర్సన్ గా రత్నమాల వైస్ చైర్మన్గా షానవాజ్ ఖాన్ ను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన పురపాలక సభ్యులను పార్టీ నాయకులు కార్యకర్తలు, శాలువాలు పూలమాలతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. గిరి తో పాటు కౌన్సిలర్లు మబ్బు రామరాజు లలితమ్మ, మిగతా కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 65 ఫిర్యాదులు.**






పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) కల్లూరు పరిధిలో నా భార్య పేరు మీద ఉన్న ఒక ఎకర పొలం ను కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకోవాలని నా పై దాడులకు ప్రయత్నిస్తున్నారని వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, శిల్పా నందవనం కు చెందిన రిటైర్డు ఉద్యోగి భక్త వత్సలం ఫిర్యాదు చేశారు. 2) తెలంగాణ హై కోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలుకు చెందిన గట్టి సుధాకర్ అలియాస్ డేవిడ్ రూ.2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, వెంకన్న బావి, బాలాజీ విలాస్ కు చెందిన భాస్కర్ నాయక్ ఫిర్యాదు చేశారు 3) నా స్నేహితులు ఇద్దరు కలిసి సిబిల్ స్కోర్ చెక్ చేస్తామని చెప్పి, డాక్యుమెంట్లు తీసుకొని , నా సంతకం ఫోర్జరీ చేశారని , శ్రీ రామ్ ఫైనాన్స్ నుండి నోటీసులు పంపించి చీటింగ్ చేశారని కర్నూల్ , వీకర్ సెక్షన్ కాలనీ కి చెందిన మల్లికార్జున ఫిర్యాదు చేశారు. 4) ఎలాంటి ఆధారాలు, ధ్రువ పత్రాలు లేకుండానే ఒక వ్యక్తి నాకు రూ.25 లక్షలు ఇచ్చానని, తిరిగి ఇవ్వాలని, రౌడీ మూకలతో కలిసి చంపుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని కర్నూలు ఎన్ఆర్ పేటకు చెందిన పారిక్ ఫిర్యాదు చేశారు. 5) కర్నూలు లో లో నా పాన్ కార్డు నెంబరు ఉపయోగించుకొని లోన్ తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కిరణ్ కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. 6) ప్రవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి గూడూరు కు చెందిన సుధాకర్ రూ . 2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు నాగప్ప వీధికి చెందిన రవిశంకర్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు మన్సరుద్దీన్ , విజయలక్ష్మి లు పాల్గొన్నారు.

# మీడియా ఉద్యోగాలు, ఉద్వేగాలపై కత్తివేటు

పల్లె వెలుగు
గుజరాత్ లోని ఒక మేజిస్ట్రేట్ కోర్టు సీనియర్ జర్నలిస్టు రవి నాయర్కు ఏడాది జైలు శిక్ష, జరిమానా విధించింది. 2020-2021 మధ్య ఆయన చేసిన ట్వీట్ల కారణంగా తమకు పరువు నష్టం కలిగిందని అదానీ గ్రూపు దాఖలు చేసిన కేసు ఇందుకు దారితీసింది. అయితే ఆ సమాచారం ఆయన స్వయంగా రాసిందా అంటే అదీ లేదు. జవహర్లాల్ నెహ్రూ పోర్టు ట్రస్టు ప్రైవేటీకరణ ప్రతిపాదనకు సంబంధించి అమెరికాకు చెందిన హిండెన్బర్గ్ పరిశోధనా కేంద్రం వెల్లడించిన కథనాలను రీ ట్వీట్ చేయడమే ఆయన నేరం. ఇది న్యాయమైన విమర్శ లేదా సహేతుక వ్యాఖ్య కిందకు రావని, నాయర్ ఉద్దేశపూర్వకంగానే ఈ తప్పు సమాచారం ప్రచురించారని వారు ఆరోపించారు. కోర్టు ఆ ఫిర్యాదులు నిరూపితమైనాయని భావించింది. ఇది కేవలం సమన్లతో ముగించే కేసు వంటిదేగాని ప్రత్యేకంగా విచారణ కూడా అవసరం లేదని వ్యాఖ్యానించింది. జర్నలిస్టుగా, వ్యాఖ్యాతగా నాయర్కు తన మాటల ప్రభావం ఎలా వుంటుందో తెలిసి కూడా ఈ పని చేశాడని అభిప్రాయపడుతూ ఇలాంటి కేసులలో ఏదో పొరబడి వుంటారని అనుకోవడానికి లేదనీ, అలా చేస్తే అసలు ఈ చట్టం ఉద్దేశమే వమ్మయిపోతుందని పేర్కొంది. అయినా కొద్దిపాటి జరిమానా, పరిమిత శిక్ష సరిపోతాయని తీర్పునిచ్చింది. అంటే ఈ కోర్టు ఉద్దేశంలో ఒక జర్నలిస్టుకు ఏడాది శిక్ష వేయడం చిన్న విషయమన్నమాట.అటూ ఇటూ దాడులు ఇక్కడ తమాషా ఏమంటే హిండెన్బర్గ్ నివేదిక తర్వాత కొన్నేళ్లకు ఇటీవలనే అమెరికా పన్నుల శాఖ అదానీ గ్రూపు అవకతవకలపై ఒక సుదీర్ఘ పరిశోధన ప్రకటించింది. విద్యుత్ కాంట్రాక్టుల కోసం వారు ముడుపులు చెల్లించినట్టు వెల్లడించింది. ఈ ముడుపుల వ్యవహారం ఇండియాలో జరిగిందైనప్పటికీ అమెరికా ద్వారా జరిగింది గనక విచారించాలని సిఫార్సు చేసింది. ఆ విషయమై భారత దేశంలో ఎంత ఒత్తిడి వచ్చినా మోడీ సర్కారు జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. అదేదో అమెరికా వ్యవహారమని మనం తలదూర్చనవసరం లేదని సమర్థించుకుంది. ఆఖరుకు అదానీకి అమెరికా అధికారులు సమన్లు జారీ చేస్తే ఏవో సాకులతో వాటి బట్వాడాకు కూడా నిరాకరించారు. మళ్లీ ఇటీవలనే ఎందుకో కొంత కదలికకు అవకాశమిచ్చారు గాని అదానీని విచారించి చర్య తీసుకుంటారనే అంచనా ఎవరికీ లేదు. కానీ అమెరికా కోర్టు మాత్రం విచారణ జరుపుతూనే వుంది. మోడీకి అత్యంత సన్నిహితుడుగా పేరొందిన అదానీపై ఈగ వాలినా కేంద్రం సహించబోదనే విషయం అందరికీ తెలుసు. కనుక ముడుపుల విషయంలో ఆయనపై చర్య తీసుకోకపోవడంతో ఆ గ్రూపు తమపై కథనాలు, వ్యాసాలు ప్రచురించిన జర్నలిస్టులపై కేసులు వేసింది. కనీసం ముగ్గురు సీనియర్ జర్నలిస్టులు పరంజరు ఠాకూర్, రవి నాయర్, అబీర్ దాస్ గుప్తాలపై లీగల్ యుద్ధం ప్రారంభించింది. ఇదే సమయంలో ప్రభుత్వం కూడా అదానీపై కథనాలిచ్చిన జర్నలిస్టులపైన సంస్థలపైన పరోక్ష యుద్ధం చేసింది. న్యూస్ క్లిక్, బిబిసి కార్యాలయాలపై పన్ను చెల్లింపులు తదితర పేర్లతో దాడులు చేసింది. 2013 లోనో మరెప్పుడో ఏదో ఒక రుణం విషయంలో వివరాలు చూపించలేదని ప్రణరు రారు ఎన్డిటివిని కోర్టుల చుట్టూ తిప్పింది. మరోవంక మారు పేరుతో అదానీ గ్రూపు ఆ సంస్థను కొనుగోలు చేసి స్వాధీనం చేసుకుంది. ఈ మధ్యనే కోర్టు రారు దంపతులపై ఆ కేసు కొట్టివేసి ఐటి శాఖకు జరిమానా విధించింది. ఇలాగే న్యూస్క్లిక్పై దాడులు చేసి ప్రబీర్ పురకాయస్థను అరెస్టు చేసింది. తీవ్ర న్యాయపోరాటం తర్వాత ఆయన బయటకు వచ్చినా కేసు కొనసాగుతూనే వుంది. గుజరాత్ ఫైల్స్ రాసిన రాణా ఆయూబ్, పరివార్ దాడులపై పోరాడిన తీస్తా సెతల్వాద్తో సహా లౌకికవాద కృషి చేసిన వారెందరినో పని చేయలేని పరిస్థితులలోకి నెట్టింది. యు.పి లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అచ్చంగా జర్నలిస్టులపై వరుస వేధింపులకు పాల్పడటాన్ని కోర్టులు కూడా పలుసార్లు తప్పుపట్టాయి. విమర్శకుల నోళ్లు నొక్కడమే దీనంతటి వ్యూహం. ప్రముఖులైన వారికే ఈ పరిస్థితి వచ్చిందంటే ఇక యూట్యూబర్లు, ఇన్ఫ్లుయన్సర్లపై మరెంత దాడి జరుగుతున్నదో తేలిగ్గా ఊహించవచ్చు. ఇందుకోసం మూడు మార్గాలు-ఆర్థిక సాంకేతిక కేసులు, ఆర్టిఐ చట్టం సవరణలు, ప్రత్యక్ష దాడులతో కంటెంటు స్వాధీనం అనే మూడు పద్ధతులకు పాల్పడుతున్నారు. విదేశీ ప్లాట్ఫాంలను కూడా నచ్చని కథనాలు ఇస్తే కోర్టులకు పిలవడం మొత్తంగా ఒత్తిడి చేసి దారికి తెచ్చుకోవడం పరిపాటి అయింది. దేశవ్యాపితంగా అక్షరాలా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ ఇందుకు మరెన్నో ఉదాహరణలున్నాయి. సామదానభేద దండోపాయాలు! మరోవంక పరివార్ను బలపర్చే వెబ్సైట్లు మాత్రం తమకు నచ్చని జర్నలిస్టులపైన, రాజకీయ పార్టీలపైన, నేతల పైన ఇష్టానుసారం అసహ్యకరమైన ఆరోపణలతో వ్యాసాలు గుమ్మరిస్తూ వస్తున్నా కనీసం పట్టించుకోవడం లేదు. ఇవన్నీ భావజాలానికి సంబంధించినవైతే మరొకటి జర్నలిస్టుల జీవనోపాధికే ఎసరు పెట్టడం. మాకు నచ్చినట్టు నడపాలి. లేదంటే మూసేసుకోవాలి. అసలే కార్పొరేట్ పోటీలో అనేక సంస్థలు నడవలేని పరిస్థితి. రాజకీయంగానో లాభాల కోసమో లేక తమ వ్యాపార ప్రయోజనాల కోసమో చేతులెత్తేసిన వారంతా మోడియాగా మారిపోయారు. వారికి అనేక రాయితీలు, సదుపాయాలు స్పాన్సర్డ్ కంటెంటు ప్రసారం చేస్తే పరోక్షంగా వ్యాపార ప్రకటనలూ సాగిపోతుంటాయి. మీడియా మాత్రమే గాక సినిమాలు తీసే దర్శక నిర్మాతలు, నటీనటులు కూడా సంఘ పరివార్ దారికి తెచ్చుకునే ఒత్తిళ్లు వేధింపులు చాలా చూస్తున్నాం. ఈ మధ్య ఆరెస్సెస్ వందేళ్ల వేడుకలకు ఎన్నడూ రాని నటీనటులు, ప్రముఖ దర్శకులు విచ్చేశారంటే రాజకీయ అభిమానంతో పాటు అంతకు ముందు నడిచిన సామదానభేద దండోపాయాలన్నిటి ప్రభావం వుందను కోవలసిందే. వారి సినిమాలకు అనుమతులూ సెన్సార్ అభ్యంతరాలు, ట్రోలింగులు, అసలు అవకాశాలు రాకుండా చేయడం ఒకటేమిటి ఇదే తెలుగు నాట కూడా జరిగింది. సనాతనం విన్యాసాల వెనక కనిపించని కోణాలు చాలా వుంటాయని పరిశ్రమకు సంబంధించిన వారు చెబుతున్నారు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లు వరుసగా మీడియా కంపెనీలను కొనుగోలు చేస్తూ విలీనం చేసుకుంటూ వాటిని పునర్నిర్మించే పేరిట




లొంగని వారిని తొలగిస్తూ వెళుతుంటారు. దశలవారీగా అనుకూల సిఇవోలను, ఎడిటర్లను తెచ్చి పెడుతుంటారు. ఇదంతా చూసే సిండికేట్లు కూడా రకరకాల పేర్లతో ఏర్పడ్డాయి. కొన్ని ప్రభుత్వం తరపున అధికారికంగా ఈ రంగంలో పనిచేస్తే మరికొన్ని ప్రైవేటు సంస్థలుగానే చొచ్చుకుపోతున్నాయి. ఇప్పుడు వారికి అత్యధిక మీడియా సంస్థలు సమకూరాయి. కార్పొరేట్ పోటీ తట్టుకోలేక, ప్రభుత్వ తోడ్పాటు లేక డజన్లకొద్దీ మీడియాలు మూతపడ్డాయి. కరోనా కొట్టిన దెబ్బ నుంచి కోలుకోలేక అనేకం ఆగిపోయాయి. 2024లో కనీసం యాభై వార్తా ఛానళ్లు సోనీ పిక్చర్స్ నెట్వర్క్, కొన్ని పెద్ద తెలుగు చానళ్ల మాతృసంస్థలతో సహా తమ లైసెన్సులను వదిలేసుకున్నాయి. వాటిలో కొన్ని మనకు కనిపిస్తున్నా యాజమాన్యాల స్వరూపస్వభావాలు మారిపోయాయి. ఒకప్పుడు ఇన్ఫోటైన్మెంట్ పేరిట వార్తలనూ వినోదాన్ని కలగలిపే పద్ధతి వుంటే ఇప్పుడు ఏకంగా ఎంటర్టైన్మెంట్లో మునిగిపోయాయి. ఒటిటికి మారిపోయాయి. సంస్థల యాజమాన్యాల సంగతి అటుంచి వాటిలో ఉద్యోగులకు దినదినగండంగా పరిస్థితి తయారైంది. ఎప్పుడు ఏ సంస్థలో వుంటామో తెలియని అభద్రత, మానసిక ఒత్తిడిలో పాత్రికేయులు, మీడియా నిపుణులు చిక్కుకు పోయారు. త్రిశంకుస్వర్గంలా పరిస్థితి తయారైంది. సాంకేతిక సవాలు. మీడియాలో వచ్చిన కార్పొరేట్ పోకడలు, వినోద వికృత లక్షణాలు నిజానికి పాలకవర్గ పాచికలకు అనువైనవే. అవసరాన్ని మించి పెట్టుబడులు గుమ్మరించడం కూడా సమాంతర స్వరాలను వెనక్కు నెట్టడంలో ఓ భాగం. కాస్త గొంతు మార్చితే, తీవ్రత తగ్గిస్తే, లేక అటూ ఇటూ విన్యాసాలు చేస్తే బాగా లాభం జరుగుతుందని ఆశపెడతారు. అవసరమైతే బాగా అవకాశాలు చూపిస్తారు. బిరుదులను, పదవులను ఎర వేస్తారు. లేదంటే ఒత్తిడి పెడతారు. ఇంతకు మించిన ముప్పు సాంకేతిక సవాలు. డిజిటల్, ఎఐ ప్రక్రియలతో బాగా భారీ దృశ్యాలు చూపిస్తారు. అంతకు తగ్గితే మనుగడ లేదనే వాతావరణం తీసుకొస్తారు. సదుపాయాలు స్పాన్సర్డ్ కంటెంటు ప్రసారం చేస్తే పరోక్షంగా వ్యాపార ప్రకటనలూ సాగిపోతుంటాయి. మీడియా మాత్రమే గాక సినిమాలు తీసే దర్శక నిర్మాతలు, నటీనటులు కూడా సంఘ పరివార్ దారికి తెచ్చుకునే ఒత్తిళ్లు వేధింపులు చాలా చూస్తున్నాం.ఎఐ తో ఇప్పుడు మొత్తానికి ఎసరుపెడుతున్నారు. ఎఐ వస్తే మీడియాలో కొన్ని విభాగాలకు అసలు పని లేకుండా పోతుందని భయం పెంచుతూ వందల మందిని తొలగించేస్తున్నారు. ప్రఖ్యాత వాషింగ్టన్ పోస్ట్లో ఏకంగా 300 మందిని ఇంటికి పంపారు. కొన్ని పత్రికలు మూసేసి ఆన్లైన్కు పరిమితం చేస్తున్నారు.

# అమెరికా ఆధిపత్య వ్యూహాలకు లొంగుబాటు

**పల్లె వెలుగు**

అమెరికా పాత్ర ప్రత్యేకించి అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పాత్ర అంతకంతకూ ఒక "బుల్డోజర్" తరహాలోకి మారిపోతున్నది. బుల్డోజర్లను ఏకపక్షంగా ప్రయోగించి బలహీనులూ, ఏ రక్షణ లేని వారి హక్కులను ఎలా కాలరాస్తారో భారతదేశం లోని మనకు ఇప్పుడు బాగా తెలుసు. మెజారిటీతో విర్రవీగే వాతావరణంలో ఈ విధంగా నగంగా దురాక్రమణకు పాల్పడటం సోషల్ మీడియా వరణంలోని భక్తగణాల నుంచి భారీ ప్రశంసలు తీసుకు వస్తుంది. అయితే అంతర్జాతీయ రంగంలో అదే విధమైన ధోరణి వల్ల రాజకీయంగా తీవ్ర నష్టం, వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి కోల్పోవడం మాత్రమే జరుగుతుంది. ఇది దేశ సార్వభౌమత్వానికి హానికరమైంది. బయటి ప్రపంచంతో భారత దేశ సంబంధాల నిర్వహణలో గత కొంత కాలంగా జరుగుతున్నది కచ్చితంగా ఇదే. పహల్గాం దాడి, పాకిస్తాన్‌పై తదనంతర సైనిక ఘర్షణ నాటి నుంచి ఇది మరింత ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. భారత, పాకిస్తాన్‌లుగా తాము లోతుగా పరిశీలించిన తర్వాతనే ఈ విరమణ జరిగిందన్న భారతదేశ ప్రకటనకు అధ్యక్షుడు ట్రంప్ ఏకపక్షంగా చేసిన ప్రకటన పూర్తి విరుద్ధంగా తయారైంది. ఏమైనా ఇరు దేశాలు అధికారికంగా ఫలితం ప్రకటించే లోపుగానే ట్రంప్ హడావుడిగా చేసిన ప్రకటనతో ద్వైపాక్షిక సమస్యల్లో తృతీయ దేశాల జోక్యానికి చోటు ఇవ్వబోమన్న మన పవిత్రమైన వచనాలను పచ్చిగా వమ్ము చేసినట్టయింది. అయితే భారత పాలనా వ్యవస్థ ఇప్పటికీ అదే మాట అంటున్నది. మరింతగా లొంగుబాటు. ఇప్పటికి కొంత కాలంగా భారత విదేశాంగ విధానం అమెరికా గొంతెమ్మ కోర్కెలకు బందీ అయిపోయిందని స్పష్టమవుతూ వస్తోంది. మోడీ సర్కారులో అది మరింత బాహాటంగా నడుస్తున్నది. వ్యవసాయం, నియంత్రణలు, డిజిటల్ విధానం, భద్రతా పొత్తులపై భారత అమెరికా వాణిజ్య ఒప్పందం ఇందుకు గట్టి సాక్ష్యం. అమెరికా విడుదల చేసిన అధికారిక ప్రకటన దీన్ని మరింతగా నిరూపించింది. 'రష్యన్ ఫెడరేషన్ నుంచి అమెరికాకు ఎదురవుతున్న ముప్పును తట్టుకోవడం కోసం సుంకాలను సవరిస్తూ అధ్యక్షుడు చేపడుతున్న చర్యలపై అధికారిక ఉత్తర్వులు' అనే పేరుతో 2026 ఫిబ్రవరి ఆరున అది విడుదలైంది. భారత అమెరికా వాణిజ్య ఒప్పందం పరిధిని అధికారికంగా అమెరికా భారత ప్రభుత్వాలు 2026 ఫిబ్రవరి 7న తెల్లవారుఝామున విడుదల చేశాయి. అంతర్జాతీయ రంగంలో భారత దేశం ఎదుర్కొంటున్న మధ్యకాలిక, తక్షణ నేపథ్యాలు ఈ పత్రాలకూ సంబంధం లేదనే+ భ్రమ కలగడానికి ఇది కారణం కావచ్చు. తన వాణిజ్య వ్యవసాయ రంగాల కోసం అనుసరిస్తున్న విధానాల కారణంగా ఇటీవలి కాలంలో అంతర్జాతీయ చర్చలలో భారత దేశం టారిఫ్ రాజుగా చిత్రించబడింది. అయితే టారిఫ్‌లతో సహా అంతర్జాతీయ వ్యవసాయ రక్షణ విధానాలను మొత్తంగా పరిగణించేట్టయితే అత్యధికమైన అభేద్యమైన టారిఫ్ సబ్సిడీ గోడలు కట్టింది. అన్యాయమైన టారిఫ్ యేతర అడ్డంకులు సృష్టించిందీ అత్యధికంగా ధనిక దేశాలే. జాతీయ



ఉత్పత్తిలో వ్యవసాయం వాటా గణనీయంగా తగ్గిపోతున్నది. అదే సమయంలో వ్యవసాయంపై ఆధారపడిన జనాభా శాతం చెప్పుకోదగినంతగా ఏమీ తగ్గడం లేదు. ఇలాంటి సమయంలో ఏ అంతర్జాతీయ ఒప్పందాన్నయినా కేవలం షరతులలో ఒక అంశంగా చూడకూడదు. కోట్లాది మంది చిన్న మధ్యతరహా రైతుల జీవనోపాధి సమస్యగా దాన్ని చూడవలసి వుంటుంది. వారు చిరు ఉత్పత్తిలో పాల్గొంటుంటారు. అయితే సబ్సిడీలు, ఆహార భద్రత అనివార్య అవసరాల కోసం భారతీయ రైతులను కాపాడేందుకు తీసుకునే ఎలాంటి చిన్న చర్యనైనా సరే వాణిజ్యపరంగా చిత్రించడం, టారిఫ్ టారిఫేతర అడ్డంకిగా ప్రతికూల ముద్ర వేయడం జరుగుతున్నది. నిజమేమిటి? కాని వాస్తవం పూర్తిగా భిన్నంగా వుంది. సగటున 39 శాతం వున్న భారతదేశ వ్యవసాయ టారిఫ్‌లనే అత్యధికమైనవిగా, దారుణంగా చిత్రించేట్టయితే అప్పుడు సంపన్న దేశాలు నిస్సందేహంగా రక్షణ విధానాలలో మరింత పెద్ద మొనగాళ్లుగా చెప్పాల్సి వుంటుంది. తృణధాన్యాలు, పాడి ఉత్పత్తులపై అమెరికా ఏకంగా 188 శాతం పైన టారిఫ్‌లు విధిస్తుంది. భారత్‌కు వ్యతిరేకంగా అమెరికా సృష్టించిన ఇలాంటి టారిఫ్ టెర్రర్‌పై దుష్ప్రచారానికి తోడు దానికి 4500 కోట్ల డాలర్ల వాణిజ్య మిగులు కలిగివుందనే ఫిర్యాదు లేవనెత్తింది. ఆ పేరుతో భరించలేని స్థాయిలో 25 శాతం టారిఫ్‌లను విధించింది. రష్యా నుంచి చమురు సహజ వాయువు తీసుకుంటున్నందుకు వేసిన శిక్ష అంటూ తర్వాత మరో 25 శాతం అదనపు టారిఫ్ విధించి 50 శాతానికి చేర్చింది. ఇక్కడ వాస్తవాలు స్పష్టంగానే వున్నాయి. అమెరికా సరుకులపై భారత దేశం విధించే టారిఫ్ 0 నుంచి 3 శాతం వుంటే భారతీయ సరుకులపై అమెరికా విధించే టారిఫ్ గతంలో ప్రతిపాదించిన 50 శాతం గాక 18 శాతానికి పెంచబడింది. ట్రీ నట్స్ ఎర్రజొన్నలు, తాజా-ప్రాసెస్ చేసిన పండ్ల వంటి వాటిపై భారత అమెరికా ఒప్పందం ఆ దేశ ఉత్పత్తులకు కొత్త మార్కెట్ సమకూర్చి పెడుతుందనేది తెలుస్తూనే వుంది. అమెరికా వ్యవసాయ మంత్రి బ్రూక్ రోలిన్స్ ట్రంప్‌నకు ధన్యవాదాలతో మాట్లాడిన దానిలో ఇదే నొక్కి చెప్పారు. "మరోసారి మన అమెరికా రైతులకు మేలు చేసినందుకు కృతజ్ఞతలు. దీంతో మనం భారత దేశపు విస్తార మార్కెట్లకు మరిన్ని వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేయవచ్చు. వాటి రేట్లు పెరగడం, గ్రామీణ ప్రాంతాల్లోకి నగదు ప్రవహించడం జరుగుతుంది. 2024లో ఇండియాతో అమెరికా వ్యవసాయ వాణిజ్య లోటు 1300 కోట్ల డాలర్లుంది. పెరిగే ఇండియా జనాభా అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు ముఖ్యమైన మార్కెట్‌గా వుంటుంది. పైన చెప్పిన వాణిజ్య లోటును తగ్గించేందుకు కూడా ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుంది. వ్యవసాయంపై కుదుర్చుకునే డజన్ల కొద్ది ఒప్పందాలలో అగ్రభాగాన అమెరికా సాధించిన తొలి విజయం ఇది." అంటూ కృతజ్ఞతలు తెలిపారు. దానికి సంబంధించిన భారీ సబ్సిడీల గురించి ఇక అసలే చెప్పనవసరం లేదు. ముందస్తుగానే ఆమోదం. వాస్తవానికి రోలిన్స్ కన్నా ముందే ట్రంప్ ఫిబ్రవరి 2న మోడీతో జరిపిన ఫోన్ సంభాషణ సారాంశాన్ని ట్వీట్ చేశారు. దీన్ని ప్రధాని ఆమోదించారన్న సంకేతం ఇచ్చారు. అయిదు రోజుల పాటు పార్లమెంటు జరుగుతున్నా భారత పాలనా వ్యవస్థ గుంభనంగా వుండిపోయింది. దీనిపై ఇప్పటికి కూడా భారత ప్రభుత్వం ఎలాంటి ఖండన విడుదల చేయలేదన్నది వేరే విషయం. అలా జరగలేదు సరికదా అమెరికా చెప్పుకున్న గొప్పలన్నీ వాణిజ్య ఒప్పందం రూపురేఖలపై వెలువడిన అధికారిక ప్రకటనలోనూ, అధికారిక ఉత్తర్వుల ప్రకటనలోనూ అవే పొందుపర్చబడ్డాయి. ఈ ఒప్పందంలో పేర్కొన్న అంశాలుగాక వచ్చే ఐదేళ్లలో 50,000 కోట్ల డాలర్ల విలువైన చమురు, ఇతర ఉత్పత్తులు అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడానికి భారతదేశం హామీనిచ్చింది. ఇది కచ్చితంగా మన స్వతంత్ర ప్రతిపత్తికి భంగం కలిగించే తిరుగులేని సాక్ష్యం. రష్యా నుంచి చవకగా కొనుగోలు చేస్తున్న చమురు సరఫరాలను విచ్ఛిన్నం చేసేందుకు అమెరికా పావులు కదుపుతున్నా కూడా మోడీ ఆ దేశం నుంచి మరింత అధిక రేటుతో చమురు తీసుకోవడానికి సమ్మతి తెలిపారు. వెనిజులా నుంచి కూడా మోడీ చమురు కొనుగోలు చేస్తారని ట్రంప్ ఆశిస్తున్నారు. అమెరికా నుంచి కొనుగోలుకు హామీ ఇచ్చిన వాటిలో వైమానిక ఉత్పత్తులు, రక్షణ ఉత్పత్తులు కూడా వున్నాయి. అమెరికా నుంచి 10,000 కోట్ల డాలర్ల దిగుమతులు చేసుకోవడం వల్ల ఇప్పుడు 4500 కోట్ల మిగులుతో వున్న భారతదేశ వాణిజ్యం ఒక్క దెబ్బతో వెనక్కుపోతుంది. అంతేగాక అమెరికా అధ్యక్షుని చర్యలతో ఈ ఒప్పందాన్ని ఏ విధంగానైనా ఉల్లంఘించకుండా చూసేందుకు నిర్దిష్టమైన ఒక పర్యవేక్షణా యంత్రాంగం కూడా ఏర్పాటవుతుంది. భారత దేశం అలా చేయడంలో విఫలమైతే వెంటనే అన్నిటిపైనా టారిఫ్‌లను పెంచేయడం జరుగుతుంది. సిగ్గుచేటు! ఈ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుని మహత్తర విజయం సాధించినందుకుగాను మోడీకి దండలు వేసి మెచ్చుకోవడం ద్వారా ప్రభుత్వం, బిజెపి తమను తామే అభినందించుకునే ప్రహసనానికి పాల్పడటం సిగ్గుచేటైన వ్యవహారం. ఏమైనా ఇరు పక్షాలు ఆమోదించిన పత్రాల పాఠాలను, దాంతోపాటు అధ్యక్షుడి అధికారిక ఉత్తర్వులను లోతుగా అధ్యయనం చేసేట్టయితే ఇది పూర్తి లొంగుబాటుగా స్పష్టమవుతుంది. భారత అమెరికా సంబంధాలలో సమాన ప్రాతిపదిక ఏ మూలనా లేదని, అమెరికా వ్యూహాత్మక క్రీడకు మన దేశం తోకగా మారిపోయే ప్రక్రియ మరింతగా జరిగిందని తెలుస్తుంది.

# శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పుష్కరిణి వద్ద కన్నులపండువగా స్వామి అమ్మవార్ల తెప్పోత్సవం

**పల్లె వెలుగు శ్రీశైలం.....**

తెప్పోత్సవంలో పాల్గొన్న నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ,దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు,ఈఓ శ్రీనివాసరావు,ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు. నంద్యాల జిల్లా శ్రీశైలం మహాక్షేత్రంలోని పుష్కరిణి వద్ద శ్రీ స్వామిఅమ్మవార్ల తెప్పోత్సవం కన్నులపండువగా సాగింది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి అమ్మవార్లకు ఆలయం సమీపంలోని పుష్కరిణి వద్ద అర్చకులు వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు ముందుగా ఆలయ ప్రాంగణంలో శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు షోడశోపచారపూజలు నిర్వహించారు అనంతరం ఉత్సవ మూర్తులకు ఆలయ రాజగోపురం నుండి పుష్పా లాంకృత పల్లకిలో ఊరేగింపుగా తోడ్కొని వచ్చి పుష్కరిణిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెప్పపై ఆశీనులు చేయించి విశేష పూజలను అర్చకులు వేదపండితులు నిర్వహించారు మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో ఎంతో శాస్త్రోక్తముగా తెప్పోత్సవం కన్నులపండువగా సాగింది తెప్పోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు పుష్కరిణి వద్దకు చేరుకుని స్వామిఅమ్మవార్ల తెప్పోత్సవాన్ని కన్నులార చూసి తరలించారు వివిధ



రకాల పుష్పాలతో చేసిన ప్రత్యేక అలంకరణతో విద్యుత్ దీపకాంతుల నడుమ ఈ తెప్పోత్సవం ఎంతో కళాత్మకంగా రూపొందించబడింది తెప్పోత్సవం అలంకరణకు ఎరుపు బంతి పసుపు బంతి చామంతి ఆస్టర్,జాబ్రా మొదలైన పుష్పాలను వినియోగించారు ఈ తెప్పోత్సవాన్ని దర్శించుకోవడం వల్ల శ్రేయస్సు కలుగుతుందని బాధలు తొలగిపోయి కోరిన కోరికలు నెరవేరుతాయని ఉత్సాహంగా సకాలంలో తగినంత వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండుతాయని ప్రతీతి ఈ తెప్పోత్సవంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి,దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు,ఈఓ శ్రీనివాసరావు,ట్రస్ట్ బోర్డు మెంబర్లు,అర్చకులు, అధికారులు పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామిఅమ్మవార్లను దర్శించుకుని





మొక్కులు తీర్చుకున్నారు.

# తెలంగాణ రైతులకు తీపి కబురు

**బోనస్ నిధులు విడుదల**



**హైదరాబాద్: ప్రతినిధి/రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక వెల్దండ):**





తెలంగాణ రైతులకు ప్రభుత్వం తీపి కాకులు చెప్పింది. వారి బాస్ బకాయిల కు సంబంధించి నిధ్రను విడుదల చేసింది. వరి రైతులకు సన్నాహోట్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ కోసం రూ. 514.36 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. నీ బోనస్ పంపిణీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 ఖరీఫ్ సీజన్లో వరి సాగుచేసిన 2.17 మంది లక్షల రైతులకు ప్రయోజనం కలగనుంది. ఈ నిధులతో పాటు పౌరసరఫరాల సంస్థ వరి బోనస్ కోసం రూ. 1939.58 కోట్లు విడుదల చేయనుంది. వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చడం సాగును పుష్కరించడానికి ప్రభుత్వం వరి క్వింటాల్ పై రూ. 500 మూసి ఇస్తున్న విషయం తెలిసిందే. కనీసం మొదలు దొరకంటే ఈ రూ. 500 అదనమని, ఈ బకాయిలు చెల్లింపున రైతులకు గాని ఏమైనా ఆర్థిక అవకాశంలో కలుగుతుంద మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.

# కొలువుదీరిన పురపాలక పాలకులు

**-నూతన మేయర్, చైర్మన్లకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు**

**-పట్టణాల అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సూచన**

**ఖమ్మం, ఫిబ్రవరి 16**





ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు నూతనంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన మేయర్‌లు, చైర్మన్లు, డిప్యూటీ మేయర్‌లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఈ నూతన సారథులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పట్టణాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సిరిపురపు లలితకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోట ధనమూర్తి, సత్తుపల్లి చైర్మన్ రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, వైరా చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, అశ్వారావుపేట చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఏదులాపురం చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కల్లూరు చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి తదితరులను అభినందించారు. పట్టణాల అభివృద్ధిలో ప్రతి వార్డు, ప్రతి డివిజన్ పురోగమించాలంటే కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కీలక పాత్ర పోషించాలని మంత్రి పేర్కొన్నారు. మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, ప్రజా సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందుబాటులో ఉండి పారదర్శకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ ఇచ్చారు. కొత్త పాలకవర్గాలు సమన్వయంతో పనిచేస్తే పట్టణాల రూపురేఖలు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.?

# గోదావరి పుష్కరాలకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**-దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహణ లక్ష్యం**

**-ధర్మపురి, కోటిలింగాల ఆలయాలకు మాస్టర్ ప్లాన్**

**జగిత్యాల, ఫిబ్రవరి 16–**

జూలై 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మిని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రహదారులు మరియు భవనాలు, దేవదాయ, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. పుష్కరాల కోసం శాశ్వత ప్రాతిపదికన చేపట్టాల్సిన పనులపై శాఖల వారీగా అధికారులను ప్రశ్నిస్తూ ముందస్తు చర్యల వివరాలు కోరారు.జిల్లాలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలని, ముఖ్యంగా ధర్మపురి మరియు కోటిలింగాల ఆలయాల కోసం సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు.

పల్లె వెలుగు

మంగళవారం 17/02/2026

## పాస్‌బుక్‌ల్లో తప్పులు- రైతులకు తిప్పలు

-ముటేషన్లకు రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు

-భూ రీ సర్వేతో రైతుల్లో గందరగోళం

-తప్పులను సరిచేయాలని వేడుకోలు



**పల్లె వెలుగు**

స్వాతంత్ర్యం వచ్చి 79ఏళ్లు పూర్తి కావస్తున్నా క్షేత్రస్థాయిలో రైతులకు భూ సమస్యలపై కష్టాలు మాత్రం తీరడం లేదు. భూ దస్త్రాలు, పాస్ పుస్తకాలలో తప్పులు దొర్లడంతో అమ్మకాలు, కొనుగోలు, వారసత్వం, గిఫ్ట్ వంటివి ఇచ్చేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మ్యుటేషన్ ప్రక్రియకు దరఖాస్తు చేసుకున్నా పూర్తిస్థాయిలో రికార్డుల్లో నమోదు లేకపోవటంతో అధికారులు వెనుకడుగు వేస్తున్నారు. అప్పటి వైసిపి ప్రభుత్వం ఆగమేఘాలపై 2022 అక్టోబర్‌లో గ్రామాల వారీగా భూ రీ సర్వే చేసి కచ్చితమైన పాస్ పుస్తకాలను రైతులకు అందజేస్తామని తెలిపింది. భూ రీసర్వే చేసి అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోతో రైతులకు పాస్ పుస్తకాలు అందజేశారు.ఆ పుస్తకాల్లో పుస్తకాల్లో భారీ స్థాయిలో తప్పులు దొర్లాయి. రాజముద్రతో పాస్‌పుస్తకాలు అందజేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం మళ్లీ భూ రీసర్వేను ప్రారంభించి రైతులకు రాజముద్రతో కొత్త పుస్తకాలు అందజేసింది. అయితే ఇప్పుడు కూడా అవే తప్పులు దొర్లాయి. కొంతమంది రైతుల పుస్తకాలలో ఫోటోలు లేకపోవడం, , భూమి ఒకరిది, పాసు పుస్తకాలలో వేరొక రైతు పేరు ఉండడం, రైతుల తండ్రి పేర్లు మార్పు, అడ్రస్సులు తప్పులు, విస్తీర్ణంలో తేడా వంటివి దొర్లాయి. వీటిని మార్చుకునేందుకు రైతులు రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగినా చేసేదేమీ లేక నానా అవస్థలు పడుతున్నారు.మండలంలో 39 గ్రామ పంచాయతీల పరిధిలో 25 సచివాలయాల్లో 51 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వం మొదటి విడతలో వన్నలి, ఆడవరం, ఉప్పరనాయుడువలస, వావిలవలస, బాలకావివలస, మునకలవలస, జోడుబందల, సరసనాపల్లితో పాటు మరో 8 గ్రామాలలో భూ రీసర్వే చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో రెండో విడతలో అంబకండి, తాటిపాడు, లక్షుంపురం, పోరాం, చాటాయివలస గ్రామాల్లో భూరీ సర్వే నిర్వహించారు.. ఈ రెండు విడతల్లో సుమారు 6,716 మందికి పాస్ పుస్తకాలు ఇవ్వడంతో వాటిలో చాలామంది రైతులకు సంబంధించి పాస్ పుస్తకాల్లో తప్పులు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో 13 గ్రామాల్లో భూ రీసర్వే కొనసాగుతుంది. మరో 19 గ్రామాల్లో భూరీ సర్వే చేయవలసి ఉందని రెవెన్యూ, సర్వే బృందం చెబుతోంది. వన్నలి గ్రామానికి చెందిన పుర్లి కనకంకు బదులుగా పూరీలిగా పాసు పుస్తకంలో ముద్రించారు. వండానపేట గ్రామంలో నారు జగన్నాథం పాస్ పుస్తకం ఖాతా నెంబర్ 70లో ఫోటోతోపాటు కులం పడలేదు. చల్ల రాంబాబుకు సంబంధించి పాస్ పుస్తకంలో ఫోటో, క్యాస్ట్, లింగం అసలు ముద్రనే లేదు. కెంబూరు అప్పలనాయుడు అనే రైతు పాస్ పుస్తకంలో అప్పలనాయుడుకు బదులుగా ఇంగ్లీషులో నారు మురళి మోహన్ అని పడింది. ఫోటో లేదు. పొదిలాపు తవిటి నాయుడు పుస్తకంలో ఫోటో లేదు. దుప్పాడ ధనుంజరు రావు అనే రైతుకు సర్వే నెంబరు 3,4లో ఫోటో, కులం, లింగం వంటివి తప్పుగా ముద్రించారు. ఇలా చెప్పుకుంటూ పోతే 32 గ్రామాల్లో రీ సర్వేలో ప్రతి రైతుకూ పాస్ పుస్తకాల్లో ఏదో ఒక తప్పు ఉంది. అన్నీ తప్పులే భూ రీ సర్వేలో నా భూముల కొలతలు జరిగాయి. హద్దులు తీసుకున్నారు. పాస్ పుస్తకం వచ్చేసరికి అన్నీ తప్పులే కనిపించాయి. అప్పల నాయుడుకు బదులుగా ఇంగ్లీషులో నారు మురళి పడింది. ఫోటో లేదు. ఇతర తప్పులు ఉన్నాయి. వీటి కోసం మ్యుటేషన్లు చేశాం. కానీ ప్రక్షాళన లేదు..పొదిలాపు వాసుదేవరావు, రైతు, వండాన పేట. లోన్లు కోసం వెళితే ఇవ్వడం లేదు. పాసు పుస్తకాల్లో రైతు పేరుకు బదులు ఇంగ్లీషులో వేరొక రైతు పేరు ముద్రించడం వల్ల బ్యాంకులకు లోన్లు కోసం వెళితే తిరిగి పంపిస్తున్నారు. ముటేషన్లకు కార్యాలయం చుట్టూ తిరిగినా ప్రయోజనం లేదు. ప్రక్షాళన చేసి కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలి.

# అవధులులేని ప్రైవేటు విద్యా వ్యాపారం

**పల్లె వెలుగు**

రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా ఉన్నత విద్యారంగం పెను మార్పులకు లోనవుతోంది. 'ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్టం–2016' ఒక వరప్రసాదమని పాలకులు ప్రచారం చేసినప్పటికీ, క్షేత్ర స్థాయిలో అది విద్యార్థులకు ఒక 'శాపం'గా మారింది. నేడు రాష్ట్రంలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల నడక చూసినట్టయితే తాము రాజ్యాంగానికి అతీతంగా భావిస్తున్నట్టు కనిపిస్తుంది. దీనికి ఉదాహరణే గత కొంత కాలంగా మోహన్‌బాబు యూనివర్సిటీ (ఎం.బి.యు)లో జరుగుతున్న పరిణామాలు. ఎం.బి.యు లోనే కాదు మిగిలిన ప్రైవేటు, డీమ్డ్, బ్రౌన్ ఫీల్డ్ యూనివర్శిటీలలోనూ ఇదే తంతు సాగుతున్నది. దోపిడి పెంచుకునేందుకే కావచ్చు ఎత్తైన భవనాలు, రంగురంగుల బ్రోచర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకుంటున్నారు. ఒక్కసారి కాలేజీలోకి అడుగుపెట్టిన తరువాత విద్యార్థి మేధస్సు కంటే తల్లిదండ్రుల పర్సుకే ప్రాధాన్యత పెరుగుతుంది. అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ 'ఎం.బి.యు' మోహన్‌బాబు యూనివర్సిటీలో వెలుగు చూసిన ఫీజుల కుంభకోణం నేపథ్యంలో ఉన్నత విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ జరిపిన విచారణలో ఎవరూ ఊహించని నిజాలు బయటపడ్డాయి. అకడమిక్ ఫీజు కాకుండా 'కెరీర్ డెవలప్‌మెంట్' పేరుతో ఒక్కో విద్యార్థి నుండి రూ.50,000 నుండి రూ.1,00,000 అదనంగా వసూలు చేశారు. డే–స్కాలర్ విద్యార్థుల నుండి కూడా మెస్, హాస్టల్ చార్జీలు వసూలు చేస్తున్నట్లు నివేదిక తేల్చింది. బిల్డింగ్ ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజు, ఇతర అడ్మినిస్ట్రేటివ్ ఫీజుల పేరుతో అదనంగా రూ.26.17 కోట్లు అక్రమంగా వసూలు చేసి పోగేసుకుంది యాజమాన్యం. ఇవి అధికారిక లెక్కలు మాత్రమే. అంతేకాకుండా అటెండెన్స్ మేనేజ్‌మెంట్‌లో అక్రమాలు, విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను దగ్గర పెట్టుకోవడం వంటి తీవ్రమైన ఉల్లంఘనల కారణంగా, యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని యుజిసి, ఎఐసిటిఇ కి కమిషన్ సిఫార్సు చేసింది. విద్యార్థుల బాధ్యతలు శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీకి అప్పగించాలని సిఫారసు చేసింది. దీనితో యూనివర్శిటీ గుర్తింపు రద్దు విషయమై హైకోర్టు స్టే విధించింది. అప్పటికీ బుద్ధిమారని యాజమాన్యం ఈ విద్యా సంవత్సరం కూడా అదనంగా ఒక్కో విద్యార్థి నుండి రూ.40 వేలు వసూలు చేసింది. చెల్లించని వారికి మిడ్ పరీక్షలకు అనుమతులు ఉండవని హుకుం జారీచేసింది. పెద్ద పెద్ద పబ్బుల్లో చూసినట్టుగా యూనివర్శిటీలో బౌన్సర్ల సంస్కృతి కొనసాగుతున్నది. యుజిసి నిబంధనల ప్రకారం క్యాంపస్‌లో విద్యార్థుల పట్ల క్రమశిక్షణా చర్యలు తీసుకోవడానికి 'ప్రోక్టోరియల్ బోర్డు' ఉండాలి తప్ప, ప్రైవేట్ సైన్యం లాంటి బౌన్సర్లు ఉండకూడదు. యూనివర్సిటీల్లో బౌన్సర్లు ఉండటం చట్టబద్ధం కాదు. అది విద్యాసంస్థలను రౌడీయిజానికి కేంద్రాలుగా మారుస్తుంది. విద్యాసంస్థల్లో ప్రైవేట్ వ్యక్తులు లేదా బౌన్సర్లను నియమించుకుని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడాన్ని పంజాబ్, హర్యానా హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. చండీగఢ్‌లోని క్లబ్‌లు, విద్యాసంస్థలకు సంబంధించిన కేసులో కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇతర ప్రైవేటు సంస్థల్లోనూ ఇదే తంతు ఇదేదో ఎం.బి.యు కే పరిమితం కాదు. మిగిలిన ప్రైవేటు యూనివర్శిటీలలోనూ ఇటువంటి వ్యాపారం వేరే పేర్లతో జరుగుతున్నది. కె.ఎల్.యు సంస్థలకు అనుకూలంగా న్యాక్ రేటింగ్ (3.65 పాయింట్లు, అంతకంటే ఎక్కువ) ఇచ్చేందుకు ఒక డీల్ కుదిరినట్లు సిబిఐ తేల్చింది. విట్, ఎస్.ఆర్.ఎం యూనివర్శిటీ అనుబంధ హాస్టల్‌లో మాత్రమే విద్యార్థి ఉండాలి. బయట ఉండేందుకు వీలు లేదు. కన్వీనర్ కోటా విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఫీజులు అందకపోయినా పరీక్షా సమయంలో ఫీజులు చెల్లించాల్సిందే. లేని పక్షంలో విద్యార్థులపై అదనంగా ఫైన్లు వేసి వసూళ్లకు పాల్పడుతున్న ఘటనలున్నాయి. ఈ ఉదంతాలు కేవలం ఒకటి లేదా రెండు యూనివర్సిటీలకు సంబంధించిన సమస్య కాదు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ వర్సిటీల గత ఐదేళ్ల ఆర్థిక లావాదేవీలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరిపిస్తే అసలు రంగు బయటకు వస్తుంది. కార్పొరేట్ శక్తులకు లైసెన్స్ విద్యా వ్యాపారానికి ఎన్ఇపి మరింత చట్టబద్ధత కల్పిస్తోంది. 'గ్రేడెడ్ అటానమీ' పేరుతో వర్సిటీలకు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుకునే అధికారాన్ని ఇచ్చింది. విద్యను 'లాభాపేక్ష లేని సేవ'గా చూడాలన్న సుప్రీంకోర్టు తీర్పులను ఈ పాలసీ తుంగలో తొక్కింది. ప్రైవేటు యూనివర్సిటీల ప్రవేశ పరీక్ష ద్వారా జరిపిన సీట్ల భర్తీలో రిజర్వేషన్లు వర్తించవు. దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాలకు, అన్ని వర్గాల పేదలకు సీట్లు నిరాకరిస్తున్నారు. మేనేజ్‌మెంట్ కోటా సీట్లను బహిరంగంగా వేలం వేస్తున్నారు. ఇది రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కును కాలరాయడమే. ఎ.యు, ఎస్.వి వంటి చారిత్రక విద్యా సంస్థలకు నిధులు కత్తిరించి, అధ్యాపకుల భర్తీలను నిలిపివేసి, ప్రైవేట్ వర్సిటీలకు భూములు కట్టబెట్టడం, రాయితీలు ఇవ్వడం ప్రభుత్వ విద్య ప్రాధాన్యతను తగ్గించివేస్తుంది. డబ్బున్న వారికి ఏసీ రూములు, పెద్ద చదువు. పేదవారికి శిథిలమైన ప్రభుత్వ కాలేజీలు. ఈ విభజన రేపటి సమాజంలో తీవ్రమైన అసమానతలకు దారితీస్తుంది. నేడు ఈ ప్రైవేట్ వర్సిటీలు కేవలం 'డిగ్రీలు ఇచ్చే కర్మాగారాలు'గా మారాయి. రంగురంగుల బ్రోచర్లు ఉన్నాయి కానీ, ప్రాక్టికల్ నాలెడ్జ్ ఇచ్చే ల్యాబులు లేవు. తీవ్రమైన వేధింపులను తట్టుకోలేక రాష్ట్రంలో ప్రతి ఏటా పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గత ఆరేళ్ళ కాలంలో ఈ ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో 31 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ బలవన్మరణాలు హాస్టల్ గదుల్లోనే జరిగాయి. వీటిని యాజమాన్యాలు ”వ్యక్తిగత కారణాలు”గా చూపి తప్పించుకుంటున్నాయి. అణచివేత, అప్రజాస్వామిక ధోరణులు ప్రైవేట్ యూనివర్సిటీలలో విద్యార్థి సంఘాలను రానివ్వరు. విద్యార్థులు తమ సమస్యలపై గళమెత్తితే, వారిని సస్పెండ్ చేయడం లేదా ఇంటర్నల్ మార్కులు తగ్గించడం వంటి బెదిరింపులకు యాజమాన్యాలు దిగుతున్నాయి. 2024 ఏప్రిల్‌లో ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో విద్యార్థి ఆత్మహత్య జరిగితే వివరాలు తెలుసుకునేందుకు వెళ్తున్న విద్యార్థి సంఘాల ను అడ్డగించడమే కాకుండా స్థానిక ఎంఎల్ఎ లను సైతం యూనివర్శిటీ సెక్యురిటీ గార్డులు, బౌన్సర్లు నిలిపివేశారు. ఇటీవల తిరుపతిలో సమస్యలపై ప్రశ్నించిన ఎస్.ఎఫ్.ఐ నాయ కులను కిడ్నాప్ చేసి,




భౌతిక దాడులకు పాల్పడ్డారు. బయటే ఇన్ని వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. విద్యాసంస్థ లోపల పశ్నించిన విద్యార్థుల పరిస్థితి ఏంటనేది ఊహకే అందదు. నియంత్రణ అవసరం..ప్రైవేటు యూనివర్శిటీలపై రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణ ఉండడం లేదు. ఇక డీమ్డ్ యూనివర్శిటీలైతే కేంద్రం చేతుల్లో ఉంటాయి. ప్రైవేటు యూనివర్సిటీల ప్రవేశ పరీక్ష ద్వారా జరిపిన సీట్ల భర్తీలో రిజర్వేషన్లు వర్తించవు. దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాలకు, అన్ని వర్గాల పేదలకు సీట్లు నిరాకరిస్తున్నారు. మేనేజ్‌మెంట్ కోటా సీట్లను బహిరంగంగా వేలం వేస్తున్నారు. ఇది రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కును కాలరాయడమే. ఎ.యు, ఎస్.వి వంటి చారిత్రక విద్యా సంస్థలకు నిధులు కత్తిరించి, అధ్యాపకుల భర్తీలను నిలిపివేసి, ప్రైవేట్ వర్సిటీలకు భూములు కట్టబెట్టడం, రాయితీలు ఇవ్వడం ప్రభుత్వ విద్య ప్రాధాన్యతను తగ్గించివేస్తుంది. డబ్బున్న వారికి ఏసీ రూములు, పెద్ద చదువు. పేదవారికి శిథిలమైన ప్రభుత్వ కాలేజీలు. ఈ విభజన రేపటి సమాజంలో తీవ్రమైన అసమానతలకు దారితీస్తుంది. నేడు ఈ ప్రైవేట్ వర్సిటీలు కేవలం 'డిగ్రీలు ఇచ్చే కర్మాగారాలు'గా మారాయి. రంగురంగుల బ్రోచర్లు ఉన్నాయి కానీ, ప్రాక్టికల్ నాలెడ్జ్ ఇచ్చే ల్యాబులు లేవు. తీవ్రమైన వేధింపులను తట్టుకోలేక రాష్ట్రంలో ప్రతి ఏటా పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గత ఆరేళ్ళ కాలంలో ఈ ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో 31 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ బలవన్మరణాలు హాస్టల్ గదుల్లోనే జరిగాయి. వీటిని యాజమాన్యాలు ”వ్యక్తిగత కారణాలు”గా చూపి తప్పించుకుంటున్నాయి. అణచివేత, అప్రజాస్వామిక ధోరణులు ప్రైవేట్ యూనివర్సిటీలలో విద్యార్థి సంఘాలను రానివ్వరు.రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం ఉండదు. సీట్ల పరిమితి, ఫీజులను నిర్ణయించే అధికారం ఆయా వర్శిటీలకే ఉంటుంది. వాటిలో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన తరువాతే ఎంసెట్ ద్వారా మన రాష్ట్రంలో ఉన్న కళాశాలలకు సీట్ల భర్తీ ప్రారంభమ వుతుంది. ఇవి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ యూనివర్శిటీలను ఒక్కొక్కటిగా మింగేసి వాటి ప్రాభల్యాన్ని పెంచుకుంటున్నాయి. దానికి ప్రభుత్వ విధానాలు దోహదం చేస్తున్నాయి. ఒక స్వతంత్ర బోర్డు ఉన్నప్పటికీ రాజకీయాలకు ప్రభావితం కాకుండా పర్యవేక్షణ ఉండాలి. డీమ్డ్ యూనివర్శిటీలపై రాష్ట్రాల అజమాయిషి అవసరం. ఉన్నత విద్యా కమిషన్ సూచించిన విధంగా ఎం.బి.యు గుర్తింపును రద్దు చేయాలి. ప్రభుత్వమే దానిని స్వాధీనం చేసుకోవాలి. అటువంటి నిర్ణయం చేయగలిగితే మిగిలిన యూనివర్శిటీలకు ఇది ఒక గుణపాఠంగా ఉంటుంది.

## వైభవంగా శ్రీశైల మల్లన్న రథోత్సవం

**శ్రీశైలం ప్రాజెక్ట్ :**

శ్రీశైలం దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామి అమ్మవార్ల రథోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. వేలాది మంది యాత్రికుల మధ్య రథోస్తవం కమనీయంగా సాగింది. ఉత్సవ మూర్తులైన స్వామి అమ్మవార్లను ఆలయ ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. రథాన్ని 11 రకాల సుగంధ పుష్పాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ రథోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేశారు. తాగునీరు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.



## మహా శివరాత్రి సందర్భంగా గురుజాల

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 16**

శ్రీ పార్వతవర్ధన సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి?. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నందవరం మండలంలోని గురుజాల గ్రామంలో ఉన్న శ్రీ పార్వతవర్ధన సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్. బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. దేవాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి ఆలయ నిర్వాహకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని, మహా రథోత్సవ హోమంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, పరమేశ్వరుని ఆశీస్సులు అందరికీ కలగాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ రాంప్రసాదరావు, సొసైటీ చైర్మన్ గోపాల్ మండల కన్వీనర్ ఖాసిం వలి, మార్కెట్ యాడ్ చైర్మన్ కురవ మల్లయ్య, చిన్న రాముడు రైస్ మిల్ నారాయణరెడ్డి, రాయచోటి రామకృష్ణారెడ్డి, ఎస్సై తిమ్మారెడ్డి, సోమల గూడూర్ వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.











# కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

**పల్లె వెలుగు**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు (ఫిబ్రవరి 16) జాతీయ సార్వత్రిక సమ్మె జరుగుతున్నది. బి.ఎం.ఎస్ మినహా మిగిలిన కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు ఈ సమ్మెకు పిలుపుని చ్చాయి. వ్యవసాయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా వంటి ప్రజా సంఘాలు దీనిని బలపరుస్తున్నాయి. వివిధ రకాల ప్రభుత్వ స్కీములలో దేశవ్యాప్తంగా దాదాపు కోటి మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో మెజారిటీ (80 శాతం) మహిళా కార్మికులు. ఈ స్కీములు అమలు చేయడం వల్ల సమాజంలో కొంతమేరకు పేదరికం తగ్గటంతో పాటు, మాతా శిశు మరణాల రేటు తగ్గింది. పిల్లల్ని బడికి అలవాటు చేయడంలో మెరుగుదల ఉంది. ఇలాంటి కీలక పథకాల్లో పని చేస్తున్న స్కీమ్ వర్కర్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. కార్మికులుగా గుర్తించాలి. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, వి.ఓ.ఎ, ఆర్.పి కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ రంగాల్లో, వైద్య, ఆరోగ్య శాఖలో పని చేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్, అర్బన్ హెల్త్ సెక్రటరీలు, ఎ.ఎన్.ఎం, స్టాఫ్ నర్సులు ఎం.ఎల్.హెచ్.పి, మెంటల్ హెల్త్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్నారు. వీరికి అదనంగా రాష్ట్రంలో ఎ.పి.శాక్స్, ఆయుష్, 104, 108, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఆరోగ్య మిత్ర, సమగ్ర శిక్ష, కస్తూర్బా, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు, ఉపాధి పథకం, ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు ఆర్పీలు, ఆర్.డబ్ల్యు.ఎస్, సత్యసాయి వాటర్ వర్క్స్, 1962 వెటర్నరీ సర్వీస్ తదితర ప్రభుత్వ పథకాల్లో అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ మానవ అభివృద్ధి సూచికలలో పురోగతి సాధించామంటే వీరి కృషి ఫలితమే. కానీ ప్రభుత్వాలు తమ ఘనతగా చెప్పుకుంటూ అసలు అభివృద్ధి సాధించిన స్కీమ్ వర్కర్లను నిర్లక్ష్యం చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ స్కీముల్లో పని చేసే వారిని కనీసం కార్మికులుగా గుర్తించలేదు. 2013లో ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (ఐ.ఎల్.సి) చేసిన సిఫారసుల ప్రకారం వీరికి కనీస వేతనాలు, గ్రాట్యూటీ, పి.ఎఫ్ ఇ.ఎస్.ఐ తదితర సామాజిక భద్రత సౌకర్యాలు అమలు చేయాలి. కేంద్రం దూకుడు కార్మికులకు ప్రమాదం. బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత చాలా దూకుడుగా 2025 నవంబర్ 21న లేబర్ కోడ్ల అమలుకు నోటిఫికేషన్లు జారీచేసింది. 2026 ఏప్రిల్ నుండి అమలుకు సిద్ధపడుతున్నారు. మన రాష్ట్రంలో ముందుగానే పని గంటలు 8 నుండి 10 గంటలకు పెంచాలని, మహిళలకు భద్రత కల్పించి రాత్రి పూట పని చేయవచ్చని అసంబ్లీలో తీర్మానం చేశారు. లేబర్ కోడ్లు అమలైతే సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కులు కోల్పోయే ప్రమాదం ఉంది. ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లొయిమెంట్ వలన పర్మినెంట్ అనే మాటను మర్చిపోవాల్సి వస్తుంది. అంతేగాక, వేతనాల కోడ్‌లో కనీస వేతనాలు ప్రతిపాదన చాలా ప్రమాదకరంగా ఉంది. మార్కెట్‌లో ఎంత తక్కువ వేతనానికి పని చేయటానికి కార్మికుడు సిద్ధపడతాడో దానిని ఫ్లోర్ వేజ్ అంటారు. జాతీయ ఫ్లోర్ వేజ్‌ని రోజుకి 178 రూపాయలుగా నిర్ణయించారు. ఇది కార్మికులను అవమాన పరచడం తప్ప మరొకటి కాదు. అనేక



రాష్ట్రాలలో అప్పటికి కనీస వేతనం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రూ.178 కంటే చాలా ఎక్కువగా ఉంది. ఈ విధానం గతంలో త్రైపాక్షిక కమిటి కనీస చేసిన వేతన నిర్ణయానికి విరుద్ధమైనది. ఐ.ఎల్.సి సిఫార్సు ప్రకారం కనీసం రూ.26,000 ఇవ్వాలి. గుజరాత్ హైకోర్టు పేర్కొన్నట్టు అంగన్వాడీ వర్కర్‌కు రూ.24,800, హెల్పర్‌కు రూ.20,300 కనీస వేతనం ఇవ్వాలి. కోర్టు తీర్పులనూ పట్టించుకోరా! ఐ.సి.డి.ఎస్ ప్రారంభించి 50 సంవత్సరాలు, ఎం.డి.ఎం ప్రారంభించి 30 సంవత్సరాలు, ఎన్.హెచ్.ఎం ప్రారంభించి 20 సంవత్సరాలైనా నేటికీ ఈ స్కీమ్‌లలో పని చేసే వారిని కనీసం కార్మికులుగా గుర్తించలేదు. ఎటువంటి చట్టబద్ధ సౌకర్యాలు అమలుచేయటంలేదు. 2022లో సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ఉన్న 26 లక్షల మంది అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేయాలని తీర్పు ఇచ్చినా నేటికీ అమలు కావడంలేదు. మన రాష్ట్రంలో 42 రోజుల చారిత్రాత్మక సమ్మె తరువాత కొన్ని జీఓలు సాధించుకున్నాం. 2024 మార్చిలో అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ అమలుచేస్తామని జీఓ.నెం.8 ఇచ్చినా నేటికీ మార్గదర్శకాలు రూపొందించలేదు. 2025 డిసెంబరు నుండి చాలామంది రిటైరు అవుతున్నారు. ఎంత ఇస్తారనేది స్పష్టత లేదు. సర్వీసులో ఉండి చనిపోయినా ఎటువంటి బెనిఫిట్లు లేవు. వివిధ రకాల స్కీముల్లో పనిచేసే వారికి వేతనాలు 3 వేల నుండి 15 వేల లోపు మాత్రమే ఇస్తున్నారు. కాని స్కీమ్ వర్కర్లు అందరూ ప్రభుత్వ ఉద్యోగులనే తప్పుడు నెపంతో సంక్షేమ పథకాలను అమలు చేయడంలేదు. ఆశా వర్కర్లు సమరశీల పోరాటాలు చేసి కొన్ని సాధించుకున్నా కనీస వేతనాలు అమలు కావటంలేదు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చెయ్యడం వలన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఈ పథకంలో పని చేస్తున్న కార్మికులకు కేవలం నెలకు 3 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అది కూడా సంవత్సరంలో 10 నెలలు మాత్రమే ఇస్తున్నారు. 11 సంవత్సరాల నుండి వేతనాలు పెరగలేదు. ఈ పథకాన్ని అక్షయ పాత్ర, ఇస్కాన్ తదితర ప్రైవేటు స్వచ్ఛంద సంస్థలకు అప్పగిస్తున్నారు. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉంటున్నాయి. వివిధ స్కీముల్లో సంవత్సరాల తరబడి పని చేసినా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించలేదు. ప్రభుత్వ శాఖల్లో రెగ్యులర్ ఖాళీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చెయ్యకుండా వివక్షత చూపుతున్నారు. కేంద్ర, ప్రభుత్వ పథకాల్లో ఉద్యోగులకు హ్యూమన్ రిసోర్స్ పాలసీ అమలు చెయ్యాలన్న నిబంధనలను రూపొందించారు. కానీ మన రాష్ట్రంలో ఉపాధి, వెలుగు పథకాల్లో తప్ప ఏ ఇతర పథకాల్లోనూ హ్యూమన్ రిసోర్స్ పాలసీని రూపొందించలేదు. నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న వారికి మినహా పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ అమలు కావడంలేదు. రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ సౌకర్యాలు లేవు. చనిపోతే కారుణ్య నియామకాలు లేవు. ఆరోగ్య బీమా లేదు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంలేదు. కొన్ని డిపార్ట్‌మెంట్లలోనే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచారు. ఇంకా చాలా డిపార్ట్‌మెంట్లలో రిటైర్మెంట్ వయస్సు పెంచలేదు. ఈ లేబర్ కోడ్లు అమలైతే ఈ సౌకర్యాలన్నీ అమలు చేయాలని అడిగే హక్కును కోల్పోయే ప్రమాదం ఉంది. పేద ప్రజలకు ఉపయోగపడుతున్న వివిధ రకాల ప్రభుత్వ స్కీములకు సరిపడా బడ్జెట్ కేటాయించలేదు. ఐ.సి.డి.ఎస్ కు రూ.23,100 కోట్లు, ఉపాధి హామీ పథకానికి రూ.95 వేల కోట్లు కేటాయించారు. ఇది ఏ మాత్రం సరిపోదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా 100 రోజుల పనిని 125 రోజులకు పెంచాలంటే కనీసం రూ.3 లక్షల కోట్ల కేటాయించాలి. 2026 మార్చిలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని ప్రకటించినా బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. ఐ.సి.డి.ఎస్ లో దాదాపు 8 కోట్ల మంది పిల్లలు, 2 కోట్ల మంది గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న అనుబంధ పోషకాహారానికి నయా పైసా పెంచలేదు. ఎంత ఇస్తారనేది స్పష్టత లేదు. సర్వీసులో ఉండి చనిపోయినా ఎటువంటి బెనిఫిట్లు లేవు. వివిధ రకాల స్కీముల్లో పనిచేసే వారికి వేతనాలు 3 వేల నుండి 15 వేల లోపు మాత్రమే ఇస్తున్నారు. కాని స్కీమ్ వర్కర్లు అందరూ ప్రభుత్వ ఉద్యోగులనే తప్పుడు నెపంతో సంక్షేమ పథకాలను అమలు చేయడంలేదు. ఆశా వర్కర్లు సమరశీల పోరాటాలు చేసి కొన్ని సాధించుకున్నా కనీస వేతనాలు అమలు కావటంలేదు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చెయ్యడం వలన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఈ పథకంలో పని చేస్తున్న కార్మికులకు కేవలం నెలకు 3 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అది కూడా సంవత్సరంలో 10 నెలలు మాత్రమే ఇస్తున్నారు. 11 సంవత్సరాల నుండి వేతనాలు పెరగలేదు. ఈ పథకాన్ని అక్షయ పాత్ర, ఇస్కాన్ తదితర ప్రైవేటు స్వచ్ఛంద సంస్థలకు అప్పగిస్తున్నారు. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉంటున్నాయి. వివిధ స్కీముల్లో సంవత్సరాల తరబడి పని చేసినా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించలేదు. ప్రభుత్వ శాఖల్లో రెగ్యులర్ ఖాళీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చెయ్యకుండా వివక్షత చూపుతున్నారు. కేంద్ర, ప్రభుత్వ పథకాల్లో ఉద్యోగులకు హ్యూమన్ రిసోర్స్ పాలసీ అమలు చెయ్యాలన్న నిబంధనలను రూపొందించారు. ఈ బడ్జెట్‌లో రూ.1140 కోట్లు పెరిగినట్లు చూపించినాడఇవి ఏమాత్రం సరిపోవు. ఈ కాలంలో డిజిటలైజేషన్, ఫేస్ రికగ్నిషన్ అమలు చెయ్యటానికి మొబైల్ ఫోన్లకు ఎటువంటి కేటాయింపులు లేవు. స్కీమ్‌లకు కేటాయింపులు పెంచాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా పేరు మార్చకుండా యథావిధిగా కొనసాగించి నిధులు పెంచాలని, విద్యుత్ సవరణ చట్టం, విత్తన సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూడ నేటి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో స్కీమ్ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేద్దాం.

# మున్సిపల్ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం: భట్టి విక్రమార్క

**9095 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా**

**పట్టణాల అభివృద్ధికి కట్టుబాటు**

**పల్లె వెలుగు**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చారిత్రాత్మక విజయాన్ని అందించిన పట్టణ ఓటర్లందరికీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సుమారు 90 నుంచి 95 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల



తీర్పు తమ ప్రభుత్వ పాలనపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. బాధ్యతాయుతమైన, పారదర్శక పాలనతో పట్టణాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల బలోపేతం, ప్రజా సేవల మెరుగుదల, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు. ఈ విజయం ప్రజల విజయం అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజల మద్దతు తమకు మరింత బాధ్యతను తీసుకొచ్చిందని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ మంత్రి తుమ్మల భేటీ

**-రెండు రాష్ట్రాల సమన్వయంపై చర్చ**

**-సరిహద్దు అభివృద్ధి అంశాలు ప్రస్తావన**

**అమరావతి, ఫిబ్రవరి 16**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య సమన్వయం, పరస్పర సహకారంతో పరిష్కరించాల్సిన పలు కీలక అంశాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని మంత్రి తుమ్మల వివరించారు. ముఖ్యంగా రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, రైల్వే మార్గాల నిర్మాణం పూర్తిచేస్తే తెలుగు రాష్ట్రాల ప్రజలకు మరింత లాభం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన వివరణాత్మక వివరాలను ముఖ్యమంత్రికి సమర్పించినట్లు తెలిపారు. ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు ఉన్నత స్థాయి చర్చల ద్వారా పెండింగ్ సమస్యలను పరిష్కరించగలవని తుమ్మల నాగేశ్వరరావు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా పరస్పర అవగాహనతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



## అగ్ని బాధితులకు అండగా యుటిఎఫ్



**పల్లె వెలుగు**

ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు యుటిఎఫ్ మండల శాఖ అండగా నిలిచింది. సోమవారం బాధితులకు వంట పాత్రలు, బట్టలను ఎంఇఒలు శ్రీనివాసరావు, వెంకన్నబాబు చేతుల మీదుగా అందచేశారు. ఒక్కో కుటుంబానికి ఆరు రకాల వంట సామాన్లు, బట్టలు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి. సుబ్బారావు, జిల్లా కోశాధికారి సిహెచ్.కేశవరావు, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.నాగేంద్రప్రసాద్, ఎంఎన్.వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు కె.సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ అరుణజ్యోతి, టిఆర్‌కె.గణపతి, ఎం.సత్యనా రాయణ, కెవి. సూర్యచంద్రరావు, హైస్కూల్ హెచ్‌ఎం చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు. బాధితులందరికీ ఒకే చోట ఇళ్ల పట్టాలుఆల్ క్యాస్ట్ కాలనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఒకేచోట ఇళ్ల స్థలాలు ఇస్తామని ఎంపి గంటి హరీష్‌మాధూర్ హామీ ఇచ్చారు. సోమవారం వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ముక్కరమ్ హుస్సేన్ సమకూర్చిన నిత్యావసర సరుకుల కిట్లను బాధిత కుటుంబాలకు ఎంపి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వము కోల్పోవడం దురదృష్టకరమన్నారు. బాధితులను ఆదుకునేందుకు, ఒకేచోట ఇళ్ల స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరం రూరల్ బ్యాంక్ సొసైటీ ఛైర్మన్ ఈలి శ్రీనివాసరావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, మండల టిడిపి అధ్యక్షుడు బోనం బాబు, కూటమి నేతలు పాల్గొన్నారు. అలాగే వైసిపి అధికార ప్రతినిధి తెన్నేటి కిషోర్ బాధితులకు నిత్యావసర సరుకుల కిట్లు అందజేశారు. అలాగే హెల్పింగ్ హండ్ సంస్థ ప్రతినిధులు బాధితులకు నిత్యావసరాలు, బట్టలు, కూరగాయలు అందించారు.

## స్ట్రెయిట్ కట్‌ను ఆధునికీకరించాలంటూ ఆందోళన



**పల్లె వెలుగు**

కాట్రేనికోన శివారు కూనవరం స్ట్రెయిట్ కట్‌ను ఆధునికీకరించి పర్రభూములను కాపాడాలంటూ మత్స్యకారులు ఆందోళన నిర్వహించారు. సోమవారం ఉదయం గచ్చకాయలపోర, పల్లం, చిర్రయానం, వేట్లపాలెం, నీళ్లరేవు, ఎన్.కొత్తపల్లి, రాఘవులుపేట, ఎస్.యానం తదితర తీర గ్రామాలకు చెందిన మత్స్యకారలు భారీ ర్యాలీ నిర్వహించారు. గచ్చకాయలపోర వంతెన వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మొగ సముద్ర ఆటుపోటులకు ఇసుక మేటలు వేసి పర్ర అంతా ఇసుకతో కూరుకు పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా తమ జీవనోపాధి కోల్పోతుందని అన్నారు. ప్రతీ యేటా ఉప్పునీటి ముంపుతో వేలాది ఎకరాల వరి పంట, కొబ్బరి తోటలు నాశనం అవుతున్నాయని అన్నారు. ప్రతీ ఏడాది అధికారులు దీనికి శాశ్వత పరిష్కారం చూపుతామని హామీలు ఇవ్వడమే తప్ప పరిష్కారం చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు మొక్కుబడి పనులు తగదని శాశ్వత పరిష్కారంగా రివిట్‌మెంట్లు నిర్మించి ఆటుపోట్లు ద్వారా ఇసుక ముంపు లేకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని వారు బైఠాయించారు. దీంతో రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నాగిడి నాగేశ్వరరావు సంఘటనా ప్రాంతానికి చేరుకుని మత్స్యకారులకు నచ్చ చెప్పేందుకు ప్రయత్నించారు. అయినా ప్రజాప్రతినిధుల నుంచి స్పష్టమైన హామీ కావాలంటూ నినాదాలు చేశారు. ఎంపి హరీష్‌మాధూర్, ఎంఎల్ఎలు దాట్ల సుబ్బరాజు, అయితాబత్తుల ఆనందరావుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఇచ్చిన హామీతో మత్స్యకారులు తాత్కాలికంగా ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు లంకె భీమరాజు, దండుప్రోలు సత్యం, బొమ్మిడి లింగేశ్వరరావు, బొమ్మిడి సూరిబాబు, మల్లాడి అన్నవరం, కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నాగిడి నాగేశ్వరరావు సంఘటనా ప్రాంతానికి చేరుకుని మత్స్యకారులకు నచ్చ చెప్పేందుకు ప్రయత్నించారు. అయినా ప్రజాప్రతినిధుల నుంచి స్పష్టమైన హామీ కావాలంటూ నినాదాలు చేశారు. ఎంపి హరీష్‌మాధూర్, ఎంఎల్ఎలు దాట్ల సుబ్బరాజు, అయితాబత్తుల అంగాని నరసింహమూర్తి, దండుప్రోలు బాలయ్య, కాలాడి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షను కాపాడుతున్న పాలక వ్యవస్థ

**పల్లె వెలుగు**

యుగయుగాలుగా భారతీయ సమాజాన్ని వేధిస్తున్న జాడ్యాన్ని కొంతైనా పరిష్కరించడం కోసం, ఉన్నత విద్యా రంగంలో దాని ప్రభావాన్ని తగ్గించేందుకోసం తీసుకొచ్చిన ఒక పాక్షిక చర్య–అందుకోసం సరికొత్త నిబంధనలు–వాటిపై భీకరమైన కుట్రపూరిత ప్రతికూలత–ఆ పైన ఒక ఆర్భాటానికి మీడియా ఇచ్చిన ఊపు! ఒక హంగామా. దాంతో ఆ చర్యలకు విఘాతం. అసలు ఆ ఆలోచనే వెనక్కు వెళ్లిపోవడం. ఉన్నత విద్యాసంస్థల్లో కుల వివక్షను ఎదుర్కొనేందుకు తీసుకొచ్చిన నూతన యుజిసి నిబంధనల వారం రోజుల కథను ఇలా వర్ణించవచ్చు. సుప్రీంకోర్టు ఈ నిబంధనలను జనవరి 29న నిలిపేసింది. మరో తేదీన వినాలని వాయిదా వేసింది. అప్పటి వరకూ 2012 నాటి నిబంధనలే కొనసాగించాలని ఆదేశించింది. ఈ నూతన నిబంధనలకు అనేక పరిమితులున్నాయి. అయినా ఉన్నత కులాల విద్యార్థులు, బిజెపి లోని కొన్ని శక్తులతో సహా పార్టీలు గగ్గోలు పెట్టిన తర్వాతనే అత్యున్నత న్యాయస్థానం రంగ ప్రవేశం చేసింది. మీడియా అయితే దీనిపై ఉన్మాద పూరితమైన ప్రచారం నడిపించింది. ఇంత వేగంగా ప్రతిస్పందన రావడం, వరుసగా ఘటనలు జరగడంబట్టి చూస్తే ఇదంతా ఒక పథకం ప్రకారం జరిగిన నాటకమేనని చాలా మంది భావించవలసి వచ్చింది. బిజెపి నుంచి బిఎస్‌పి వరకూ రాజకీయ పార్టీలు మల్లగుల్లాలు పడ్డాయి. మొదట నూతన నిబంధనలను అన్యమనస్కంగానే ఆహ్వానించాయి. తర్వాత కోర్టు ఇచ్చిన స్టేనూ ఇవి హర్షించాయి. ఆ స్టేతో కులీన వర్గాల ఆందోళన సద్దుమణిగింది. అన్నీ యథాతథంగా మామూలు స్థితికి చేరాయి. వివక్ష వికృతాలు. యుజిసి 2026 జనవరి 11న కొత్త నిబంధనలను ప్రకటించింది. అంతకు ముందు సుదీర్ఘమైన సంప్రదింపుల ప్రక్రియ కొంతవరకూ సుప్రీంకోర్టు అజమాయిషీలో కూడా జరిగింది. ఉన్నత విద్యాసంస్థల్లో సాగే తీవ్రమైన కుల వివక్షను అరికట్టడంలో అదివరకున్న 2012 నిబంధనలు విఫలమైనాయి గనక వాటి స్థానంలో ఈ నూతన నిబంధనలు తేవాలన్నది ఉద్దేశం. రోజువారీ వేధింపులు దుర్భాషలతో పాటు శారీరకంగా హింసించడం కూడా ఆ దారుణ వివక్షలో భాగంగా వుంటుందని గుర్తు చేయవలసి వుంటుంది. 2016లో రోహిత్ వేముల, 2019లో పాయల్ తాడ్వి ఆత్మహత్యలు వేళ్లూనుకుపోయిన ఈ దారుణ జాడ్యానికి సాక్ష్యాలుగా నిలిచాయి. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఉన్నత విద్యాసంస్థలలో 2014–21 మధ్య 24 మంది ఎస్‌సి, ముగ్గురు ఎస్‌టి, 41 మంది ఒబిసి వర్గాల విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 2021లో పార్లమెంటులో చెప్పారు. ఐఐటిలు, ఐఐఎంలు, నిట్‌లు వివిధ వైద్య కళాశాలలు ఈ జాబితాలో వున్నాయి. రాష్ట్రాలు నడిపే విశ్వవిద్యాలయాలు, ఇంకా ఇతర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన వివరాలు అందుబాటులో లేవు. బహుశా ఆ సంఖ్య కూడా దిగ్భ్రాంతికరంగానే వుండొచ్చు. గత అయిదేళ్లలో విశ్వవిద్యాలయాల్లో వివక్షా ఘటనలు 118.4 శాతం పెరిగాయని యుజిసినే సుప్రీంకోర్టు ముందు ఇచ్చిన నివేదికలో అంగీకరించింది కనుక 2012 నాటి నిబంధనలు ఏ మేరకు గట్టిగా పని చేశాయన్నది దీన్నిబట్టే తెలుస్తుంది. సంవత్సరానికి 200 కంటే తక్కువ నుంచి దాదాపు 400కు పెరిగాయి. ఉన్నత విద్యాసంస్థల్లో పాతుకుపోయిన దురభిప్రాయాలు ముఖ్యంగా ఐఐటి, ఐఐఎం వంటి ఉన్నత స్థాయి సంస్థల్లో మరింత పెరుగుతాయని విశ్లేషకులు అనేకమంది చెప్పారు. 2020 డిసెంబర్‌లో విద్యా మంత్రిత్వశాఖ నియమించిన ఎనిమిది మంది ఐఐటి డైరెక్టర్ల కమిటీ ఐఐటిలలో రిజర్వేషన్లు ఎత్తివేయాలని




సిఫార్సు చేయడం ఇందుకో మచ్చుతునక. అవి జాతీయ స్థాయి పరిశోధనా సంస్థలు గనక వాటిలో రిజర్వేషన్లు వుండకూడదని ఆ కమిటీ పేర్కొంది. డైరెక్టర్లే ఎస్.సి/ఎస్.టి/బి.సి విద్యార్థులు పరిశోధన చేయలేనివారని భావించిందంటే ఇక ఉన్నతాధికార బృందాలు /విద్యార్థులు/ అధ్యాపకులు ఎలా ఆలోచిస్తారో ఎవరైనా ఊహించుకోవచ్చు. వ్యవస్థాగతంగా ఈ మొగ్గు ఎలా వుంటుందో చెప్పే మరో ఉదాహరణ చూద్దాం. 45 కేంద్ర విశ్వవిద్యాలయాలలో ఒక్క ఎస్‌సి వైస్‌ఛాన్సలర్ మాత్రమే వున్నట్టు 2021లో విద్యా మంత్రిత్వ శాఖ లోక్‌సభకు తెలియజేసింది. కేంద్ర సంస్థలలో ఎస్.సి లకు 15 శాతం, ఎస్.టి లకు 7.5 శాతం, ఒ.బి.సి లకు 27 శాతం, ఇ.బి.సి లకు 10 శాతం రిజర్వేషన్లు వుండాలనేది రాజ్యాంగ నిర్దేశమని ఇక్కడ గుర్తు చేసుకోవాలి. ఎస్.సి, ఎస్.టి, ఓ.బి.సి కులాలతో పాటు ముస్లింల వంటి ఉపేక్షిత వర్గాలకు చెందిన విద్యార్థులపై రోజువారీగా సాగే నిర్విరామ వివక్షతకు గురయ్యేవారి సంఖ్య పెరుగుతున్నది. దాంతో విద్యాసంస్థలలో స్వేచ్ఛాయుత అనుభవంగా వుండవలసింది పోయి మనుగడ దుర్భరంగా తయారవుతున్నది. ఆ పరిస్థితిని చక్కదిద్దే పాలనా చర్యల కోసమే యుజిసి నూతన నిబంధనలు అవసరమైనాయి. ప్రధాన తేడా అదే..మరీ ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, తెగలు, విద్యాపరంగా ఆర్థికంగా వెనకబడిన తరగతులకు చెందిన వారు, అంగవైకల్యం వున్నవారు వీటిలో ఏదైనా ఒక తరగతికి చెందిన వారిపై కేవలం మతం, కులం, జాతి, లింగం, జన్మస్థలం, శారీరక లోపం వంటి వాటిని బట్టి సాగే వివక్షను అంతమొందించడం యుజిసి నూతన నిబంధనల లక్ష్యంగా పేర్కొనబడింది. 2012 నాటి నిబంధనల స్థానంలో ఈ కొత్తవీ తీసుకురావడం అందుకే. యుజిసి పరిధిలోకి వచ్చే అన్ని విద్యాసంస్థలకూ ఈ కొత్త ఉత్తర్వులు వర్తిస్తాయి. ఐఐటిలు, ఐఐఎంల వంటి వాటిని వదిలేయడం అందుకోసమే. ఈ నిబంధనల ప్రకారం ప్రతి సంస్థలోనూ సమాన అవకాశాల కేంద్రాలు, సమతా కేంద్రాలు, సమతా దళాలు స్థాపించాల్సి వుంది. 2012–2026 నిబంధనల మధ్య అతి పెద్ద తేడా ఏమంటే ఈ దఫా ఓబిసిలను కూడా చేర్చడమే. ఉన్నత కులాలలో నిరసనకు ఇదే కారణమైంది. అంతేగాక 2012 నిబంధనలు సలహా పూర్వకమైనవి తప్ప వాటిని పాటించని సంస్థలపై ఎలాంటి చర్యలు సిఫార్సు చేసే అధికారం కల్పించలేదు. కాని 2026లో వచ్చిన ఈ నిబంధనల ప్రకారం అలాంటి వాటిపై తీవ్ర జరిమానాలు, అసలు నిధుల మంజూరులో యుజిసి పరిధి నుంచి తొలగించడం వంటి శిక్షా చర్యలకు అవకాశం కల్పించబడింది. 2012 నిబంధనల ప్రకారం వివక్ష నిరోధ అధికారి నియామకంతో పాటు ఆ అధికారి నిర్ణయాన్ని సంస్థ అధిపతికి నివేదించే అవకాశం కల్పించబడింది. కొత్త నిబంధనల్లో ఆ ప్రక్రియను మరింత విస్తరించడమేగాక వాటిని పరిష్కరించే పద్ధతులు కూడా రూపొందించబడ్డాయి. అయితే తప్పుడు ఫిర్యాదుల విషయంలో ఏం చేయాలనేది మాత్రం పాత దాంట్లో వున్నది కాస్త కొత్త దాంట్లో తొలగించారు. తలకిందులు వాదనలు. కొత్త నిబంధనలకు వ్యతిరేకంగా సాగుతున్న ఆందోళనలో తప్పుడు ఫిర్యాదులను అరికట్టడంతో పాటు తలకిందులు (రివర్స్) వివక్షతో సహా ఉన్నత కులాల విద్యార్థులకు వచ్చే ప్రమాదాలనే వాటిపై అనేక ఊహాత్మక అంశాలను తీసుకొచ్చారు. కుల విభజనను ప్రోత్సహించడం, దారుణమైన జరిమానాల వంటి వాటినీ పేర్కొంటున్నారు. ఏడాది క్రితం వరకూ ఈ నిబంధనల ముసాయిదాకు మార్గదర్శకం వహించిందీ పర్యవేక్షించిందీ సుప్రీంకోర్టే. నిబంధనలకు తుది రూపం ఇచ్చేందుకు యుజిసికి పచ్చ జెండా ఊపిందీ అదే. అయితే ఉన్నత కులాల విద్యార్థుల ఆందోళనలతో అది ఏకీభవించి స్టే ఇచ్చినట్టు కనిపిస్తుంది. తలకిందులు (రివర్స్) వివక్ష గురించీ, కుల విభజనల ప్రజ్వలన గురించి ఉన్నత కులాల విద్యార్థులు వెలిబుచ్చుతున్న ఆందోళనలు చాలా ఊహాజనితమైనవి. కుల వివక్ష ఇప్పటికే సమాజంలోనూ, ఉన్నత విద్యాసంస్థలలోనూ చొచ్చుకుపోయి వుంది. ఈ అమానుష పద్ధతులను అరికట్టేందుకు తీసుకునే చర్యల వల్ల విభజన మరింత తీవ్రం కావడం జరగదు. ఇది చాతుర్వర్ణ వ్యవస్థను కాపాడాలనే ఆరెస్సెస్, బిజెపి వాటి వత్తాసుదార్లు దశాబ్దాలుగా వినిపిస్తున్న వికృత తర్కం మాత్రమే. హిందూ సమాజంలో వివిధ తరగతుల మధ్య సమరసత (కచ్చితంగా చెప్పాలంటే నిరావేశం, సౌహార్ద్రత) అంతకంతకూ ఎక్కువగా ఆరెస్సెస్ చెబుతూ వస్తున్నది. వివక్షకు పాల్పడిన వారిపై ఎలాంటి శిక్షలు విధించే చర్యలు వుండరాదని ఆరెస్సెస్ గట్టిగా వాదిస్తున్నది. శిక్షల విధింపుగాక నచ్చజెప్పే పద్ధతులతోనే ఈ విషయంలో హృదయ పరివర్తన తీసుకురావాలని వారి వాదన. అసలు వ్యూహం.. ఇవన్నీ కుల వివక్షను, దొంతరలను కప్పిపుచ్చే పచ్చి తప్పుడు వాదనలు మాత్రమే. వారు ఇలాంటి మాటలు వందల ఏళ్లుగా చెబుతూనే వున్నారు కాని కుల వ్యవస్థలో కాస్త కూడా మార్పు తేలేకపోయారు. కుల వ్యవస్థ అనేది సంప్రదాయంలో లోలోతుగా పాతుకుపోయి వుంది. మతగ్రంథాలు కూడా చాతుర్వర్ణ వ్యవస్థనే బోధిస్తున్నాయి. కనుక కుల విభజనను కప్పిపుచ్చాలనుకోవడం, హృదయ పరివర్తన కోసం ప్రార్థనలు చేయడం వృథా ప్రయాసే. అది అనుక్షణం కుటుంబాలు విద్యాలయాలలో మొత్తం సమాజ జీవితంలో అనుక్షణం కొనసాగించబడుతున్నది. అయితే ఆరెస్సెస్, బిజెపిలకు ఎన్నికల కత్తికి కూడా పదును పెట్టుకోవాల్సిన అవసరం వుంది. దళితులు ఆదివాసులు విస్తారమైన ఓబిసి వర్గాల మద్దతు లేకుండా తాము ఎన్నికలలో విజయం సాధించే అవకాశం చాలా తక్కువని వారికి తెలుసు. ఏవో పైపై చర్యలతో ఈ విస్తార వర్గాలను ఆకట్టుకోవడం కోసం బిజెపి ఆర్భాటం చేస్తుంటుంది. యుజిసి నిబంధనలు ఈ కోవలోకే వస్తాయి. విశ్వవిద్యాలయాలు, కళాశాలలో కుల వివక్షకు వ్యతిరేకంగా ఒక వైఖరి తీసుకున్నట్టు కనిపించాలి. దానికోసం షరామామూలుగా ఒక పాలనా పరమైన కమిటీలు జరిమానాల పద్ధతి ప్రవేశపెట్టాలి. పాత ప్రయత్నాలు విఫలమైనాయి గనక మరింత తీవ్రమైన కొత్త పద్ధతులు తీసుకొస్తే బిజెపి కిరీటంలో మరో కలికితురాయి చేరుతుంది–అదే వారి ఆలోచన. సమరసత, కుల వివక్షపై పాలనాపరమైన పోరాటం–పరస్పర విరుద్ధమైన ఈ రెండు లక్ష్యాలను నెరవేర్చుకోవడం జరగాలంటే మొదట యుజిసి కొత్త ఉత్తర్వులను ప్రకటించాలి. తర్వాత దానికి వ్యతిరేకంగా నిరసనలు సృష్టించడం–చివరకు అస్పష్టమైన రీతిలో కోర్టు స్టే వచ్చే పరిస్థితి కల్పించడం ఒక వ్యూహంలో+ భాగమే. ఎవరో కొందరు సీనియర్ నాయకులు లేదా బృందం ముందే పథకం ప్రకారం చేశారని కాదు. ఈ ఘటనా క్రమం మాత్రం అందరినీ సంతోషపెడుతూనేడ హిందూ సమాజంలో కులాల అణచివేతను కప్పిపుచ్చేందుకే దారితీస్తుంది.

## బీఆర్‌ఎస్ పార్టీ చేస్తే తప్పులేదు–వేరే పార్టీ వాళ్లు చేస్తే తప్పా..!

**వెల్దండ ఫిబ్రవరి 16 ప్రతినిధి/రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**

మున్సిపాలిటీ ఎన్నికల చైర్మన్ తులు వేసి 2020లోతుక్కు గూడా మున్సిపాలిటీ ఎన్నికల్లో ఐదు ఎక్స్ అఫీషియా సభ్యులు (ఎంపీలు మరియు శాసనన సభ్యులు) వివాదానికి దారితీసింది. ఇది వార్డు స్థాయి ఫలితం దగ్గరగా ఉన్నప్పటికీ బీఆర్‌ఎస్ నియంత్రణ సాధించిందని మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ ఆరోపించారు. అప్పట్లో రాజ్యసభ ఎంపీతోసహా ఈ కేసును కోర్టు లో సవాలు చేశారు. ఈ చట్టం 2019 అర్హత పై వివాదాన్ని చూపింది. 2020 ఎన్నికల్లో బిజెపి 9, కేవలం 5 స్థానాలు, 1 స్వతంత్ర అభ్యర్థి, కేవలం 5 మంది ఎన్నికైన సభ్యులు మాత్రమే ఉన్నప్పటికీ నాలుగు ఎక్స్ ఆఫీసియా ఓట్ల ద్వారా ఛైర్పర్సన్ స్థానాన్ని కొల్లగొట్టిన విషయాన్ని ఆరోపించారు. అప్పుడు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఎక్కడున్నారనీ మోతిలాల్ నాయక్ ప్రశ్నించారు.



## 23వ బయో ఏషియా 2026 సదస్సుకు శ్రీకారం

**–ఈ నెల 17, 18న హైదరాబాద్‌లో అంతర్జాతీయ మహాసభ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 16**




తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సును ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈ నెల 17, 18 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. జీవశాస్త్ర రంగంలో సాంకేతిక విప్లవానికి వేదికగా నిలిచే ఈ మహాసభకు దేశ విదేశాల నుంచి ప్రముఖులు హాజరుకానున్నారు. 'టెక్ బయో అన్‌లీష్డ్ కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో విప్లవాత్మక పరిణామాలు' అనే ఇతివృత్తంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో లైఫ్ సైన్సెస్ రంగంలో భవిష్యత్ ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంశాలపై చర్చలు జరుగుతాయి. టెక్ బయో ఆవిష్కరణల్లో దేశం ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదుగుతున్న తరుణంలో ఈ సదస్సు కీలకంగా మారింది. లైఫ్ సైన్సెస్ రంగంలో ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏర్పాటు చేసే అంతర్జాతీయ ప్రదర్శనను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం సదస్సును ప్రారంభించి ప్రసంగిస్తారు. రెండు రోజుల పాటు జాతీయ, అంతర్జాతీయ నిపుణులు, శాస్త్రవేత్తలు, జీవశాస్త్ర రంగ నిపుణులు వివిధ అంశాలపై ప్రసంగించనున్నారు. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో అమెరికాకు చెందిన పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం వైద్య విద్యా విభాగ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, ఆమ్జెన్ సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ కీలకోపన్యాసాలు చేయనున్నారు. విజ్ఞానం, సాఫ్ట్‌వేర్ సరఫరా, తదుపరి తరం బయోలాజిక్స్, ఔషధ పరిశ్రమ, బయోటెక్నాలజీ భవిష్యత్తు, కృత్రిమ మేధస్సు, పరిశోధనాభివృద్ధి, గ్లోబల్ ప్రభావం, తెలంగాణ రైజింగ్ 2047 ప్రపంచ స్థాయి జీవశాస్త్ర వాతావరణ నిర్మాణం వంటి అంశాలపై చర్చలు సాగనున్నాయి.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అరాచకాలపై కేటీఆర్ ఆగ్రహం

**–కిడ్నాప్‌లు, దాడులతో పదవుల కొల్లగొట్టే కుట్ర ఆరోపణ**
**–డీజీపీ, ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలంటూ డిమాండ్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 16**




తెలంగాణలోని పలు మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా అధికార కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిన ప్రభుత్వం పోలీసు బలగాలను అడ్డుపెట్టుకొని గూండాల మాదిరిగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీలు, ఎంపీలు ఎక్స్ అఫీషియో ఓట్ల పేరుతో దొంగ ఓట్లను నమోదు చేసుకొని పదవులు పొందాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని విమర్శించారు. తొర్రూరు, జనగామ, క్యాతనపల్లి, కాగజ్‌నగర్ తదితర పట్టణాల్లో చోటుచేసుకున్న ఘటనలను ప్రస్తావిస్తూ, గెలిచిన ప్రజాప్రతినిధులను కిడ్నాప్ చేసే ప్రయత్నాలు, దాడులు, బెదిరింపులు జరగడం రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంతలా దిగజారాయో చూపుతున్నాయని అన్నారు. పలు చోట్ల మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలపై కాంగ్రెస్ అనుచరులు దాడులు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ ఒత్తిడితో కోరం ఉన్న చోట్ల కూడా ఎన్నికలను వాయిదా వేయడం ఎన్నికల ప్రక్రియను అవమానపరిచే చర్య అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులపై రాష్ట్ర డీజీపీ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల సంఘం సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని సాగిస్తున్న అరాచకాలకు తెలంగాణ ప్రజలే తగిన సమాధానం చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీఆర్‌ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ఆదిలాబాద్ మున్సిపాలిటీలో ఎన్నికల ఉపసంహారణ

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 16**

ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అమలులో ఉన్న ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తక్షణమే ఉపసంహరించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పదవులకు నిర్వహించిన పరోక్ష ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తికావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగిసినందున మున్సిపాలిటీ పరిధిలో అమలులో ఉన్న ఎన్నికల నిబంధనలు ఇకపై వర్తించవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధుల ఎన్నికల అనంతరం సాధారణ పరిపాలన విధులు యథావిధిగా కొనసాగనున్నాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు, సంబంధిత వర్గాలకు విస్తృతంగా చేరవేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ పూర్తైనందుకు సంతోషం వ్యక్తం చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguews9@gmail.com